# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 92 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 29-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




తిరుమలలో ఒక్క రోజే 4.22 లక్షల లడ్డూల విక్రయం



70 శాతం గాజా ఆక్రమణ.. సైన్యానికి నెతన్యాహు ఆదేశాలు

## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది



- మహానాడుకు 11 లక్షల మంది హాజరయ్యారన్న నారా లోకేశ్
- వీరంతా ఈ-అటెండెన్స్ లో నమోదు చేయించుకున్నారని వెల్లడి
- అన్ని నియోజకవర్గాల్లో మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్న లోకేశ్
- రాజారెడ్డి అరాచకాలను ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని వ్యాఖ్య

తొలిసారి హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తున్న మహానాడు సంచలన రికార్డు సృష్టించిందని టీడీపీ - మిగతా 2 లో

## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది



- ★ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పవన్ కల్యాణ్ నివాళి
- ★ ప్రజా పక్షం వహించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని కొనియాడిన పవన్
- ★ రూ.2కే కిలో బియ్యం పథకంతో పేదల ఆకలి తీర్చారని ప్రశంస
- ★ ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నడుపుతోందని వెల్లడి

దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు - మిగతా 2 లో

# లోకేష్ ప్రతిపాదనను ఆమోదిస్తున్నాం

- “జై కార్యకర్త” నినాదంతో ముగిసిన టీడీపీ మహానాడు.. 24.5 లక్షల మంది హాజరు
- గొడ్డలి పార్టీకి గంజాయి, బ్లేడ్, పేటీఎం బ్యాచ్‌లు ఉన్నాయంటూ చంద్రబాబు తీవ్ర ఆరోపణలు
- గతంలో పరదాల పాలన, ఇప్పుడు ప్రజల మధ్య పాలన సాగిస్తున్నామని వెల్లడి
- పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చారిత్రక ప్రకటన



2లో

“జై కార్యకర్త... జై జై కార్యకర్త” అంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతూ, భవిష్యత్ రాజకీయాలకు, ప్రభుత్వ పాలనకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మహానాడు ముగింపు వేదికపై నుండి ఉద్వేగ్న ప్రసంగం చేశారు. రెండు రోజుల పాటు డిజిటల్ వేదికగా అత్యంత వైభవంగా జరిగిన ఈ మహానాడులో కార్యకర్తే అధినేత అనే స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, 2029 ఎన్నికలే

## బెంగళూరులో లేని గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్

సిద్ధరామయ్య రాజీనామా సమర్పణపై సస్పెన్స్



- కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు దాదాపు ఖాయం
- సిద్ధరామయ్య నేడు రాజీనామా చేసే అవకాశం
- డిప్యూటీ సీఎం డీకేకు పగ్గాలు అప్పగించాలని హైకమాండ్ నిర్ణయం
- ఢిల్లీలో జరిగిన వరుస భేటీల అనంతరం సిద్ధరామయ్య అంగీకారం
- గవర్నర్ అత్యవసర పనిపై ముంబై వెళ్లడంతో రాజీనామా సమయంపై అనిశ్చితి
- సిద్ధరామయ్యను తొలగిస్తే ఊరుకోబోమంటూ అహిందా సంఘాల హెచ్చరిక

కర్ణాటక రాజకీయాల్లో కొన్ని నెలలుగా సాగుతున్న అంతర్గత అధికార పోరాటం చివరకు - మిగతా 2 లో

# కర్ణాటక కాబోయే సీఎం

- డీకే శివకుమార్ ఆస్తులు ఐదేళ్లలో ఎంత పెరిగాయంటే!
- 2018లో రూ.840 కోట్ల ఆస్తులు చూపిన డీకే శివకుమార్
- 2023లో రూ.1,400 కోట్లకు పైగా ఆస్తులను ప్రకటించిన డీకే శివకుమార్
- రూ.263 కోట్ల అప్పును చూపించిన డీకే శివకుమార్



2లో

కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. శనివారం

## ఎన్టీఆర్ కలలను సాకారం చేయడానికి కట్టుబడి ఉన్నాం



- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మోదీ నివాళి
- అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా పని చేశారని కితాబు
- ఎన్టీఆర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత సీఎం - మిగతా 2 లో

# హార్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

ఇరాన్‌కు ట్రంప్ గట్టి వార్నింగ్

- అది అంతర్జాతీయ జలభాగమని, ఆధిపత్యం చెల్లదని స్పష్టీకరణ
- ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీతో ఇరాన్ సైనిక శక్తిని దెబ్బతీశామన్న ట్రంప్
- ఆంక్షలతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని వ్యాఖ్య
- దౌత్యమే మొదటి ప్రాధాన్యమన్న అమెరికా విదేశాంగ మంత్రి



వ్యూహాత్మకమైన హార్మూజ్ జలసంధిపై నియంత్రణ సాధించాలని చూస్తున్న ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఆ జలసంధి ఏ ఒక్క దేశానికీ చెందదని, అది అంతర్జాతీయ జలభాగమని, దానిని అందరికీ అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. వైట్‌హౌస్‌లో జరిగిన క్యాబినెట్ సమావేశంలో - మిగతా 2 లో

# మాట తప్పని రేవంత్ రెడ్డి

- మైత్రివనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ మైత్రివనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు
- తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్‌కు సీఎం నివాళులర్పించగా,
- ఈ కార్యక్రమం అభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది.



2లో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. హైదరాబాద్‌లోని మైత్రివనం చౌరస్తాలో తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఎన్నికల ప్రచారం సమయంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకోవడంతో ఎన్టీఆర్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మైత్రివనం చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూలతో అలంకరించిన ఎన్టీఆర్ విగ్రహం అందరినీ ఆకట్టుకుంది. అభిమానులు నినాదాలతో సందడి చేస్తూ

# పాక్‌కు పహల్గాం మాస్టర్‌మైండ్ సైఫుల్లా కసూరి గట్టి వార్నింగ్

- ఇజ్రాయెల్‌తో సంబంధాలపై ముస్లిం దేశాలకు లష్కర్ నేత సైఫుల్లా కసూరి హెచ్చరిక
- ఇజ్రాయెల్‌ను గుర్తించే పాలకులకు విధ్వంసం తప్పదని తీవ్ర వ్యాఖ్యలు
- సౌదీ-పాక్ రక్షణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా చిత్రీకరించే ప్రయత్నం
- ఇజ్రాయెల్‌కు 400 కి.మీ. దూరంలో పాక్ ఉందని కసూరి వ్యాఖ్య



లష్కరే తొయిబా (హమ) డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరి సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చుకోవాలని భావిస్తున్న ముస్లిం దేశాలను హెచ్చరించాడు. ఇజ్రాయెల్‌ను అంగీకరించే ఏ దేశం లేదా పాలకుడైనా ‘విధ్వంసం’, ‘నాశనం’ చవిచూస్తారని వార్నింగ్ ఇచ్చాడు. ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న కసూరి ప్రసంగం.. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు, అబ్రహం ఒప్పందాలపై జరుగుతున్న చర్చల - మిగతా 2 లో

## కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

- త్వరలో కాజీపేటలో ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని వెల్లడి
- రానున్న ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందన్న మంత్రి
- ఇక్కడ తయారయ్యే రైళ్లను స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగిస్తామన్న మంత్రి



తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలో - మిగతా 2 లో

## తెలంగాణకు చంద్రబాబు లాంటి నాయకుడి దిశానిర్దేశం అవసరం

- ★ తెలంగాణకు టీడీపీ అవసరం ఉందన్న మహిళా నాయకురాలు
- ★ లోకేశ్ వంటి డైనమిక్ లీడర్ తెలంగాణకు కావాలని అభిప్రాయం
- ★ 22 ఏళ్లుగా టీడీపీ అధికారంలో లేకున్నా జెండా పట్టుకుని నిలబడ్డామని వ్యాఖ్య



ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు లాంటి నాయకుడి దిశానిర్దేశం అవసరమని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న అన్నారు. మహానాడు సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణకు టీడీపీ అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణకు నారా లోకేశ్ వంటి యంగ్ డైనమిక్ లీడర్ కావాలని అన్నారు. లోకేశ్ ఏపీ విద్యా శాఖ - మిగతా 2 లో

## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది

మొదటిపేజీ తరువాయి – వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు 11 లక్షల మంది క్యాడర్ హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ–అటెండెన్స్‌లో వీరంతా నమోదు చేయించుకున్నారని తెలిపారు. మహానాడులో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సిద్ధాంత పరంగానే తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ తెలిపారు. జగన్ మాదిరి తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోబోమని చెప్పారు. టీడీపీ ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు సాగుతుందని అన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పేపర్లను లాక్కుని ఎలాంటి అరాచకాలకు పాల్పడ్డారో అందరం చూశామని చెప్పారు. డీఎస్సీపై జగన్ వేయించిన కేసులన్నింటినీ కోర్టు కొట్టివేసిందని తెలిపారు. జగన్ తన కుటుంబ చరిత్రను తానే తవ్వి తీయించారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాజారెడ్డి అరాచకాలు, బైరైటీస్ గనుల కోసం చేసిన హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని అన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది

మొదటిపేజీ తరువాయి – (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు. ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్ల'ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ కలలను సాకారం చేయడానికి కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి – ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళి అర్పించారు. పేద, అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ పని చేశారని కితాబునిచ్చారు. ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం పేదల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని అన్నారు. చిత్ర పరిశ్రమకు ఎన్టీఆర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని మోదీ కొనియాడారు. ఎన్టీఆర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదల కోసం ఎన్టీఆర్ కన్న కలలను సాకారం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

## హర్మ్యూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు

మొదటిపేజీ తరువాయి – ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు జరుగుతున్నప్పటికీ, ఈ రవాణా మార్గాన్ని మూసివేయాలని చూస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఇటీవల అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో పాటు కఠినమైన ఆర్థిక ఆంక్షల కారణంగా ఇరాన్ సైనిక, ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని ట్రంప్ పేర్కొన్నారు. "మా దెబ్బకు వారి రక్షణ వ్యవస్థ కుప్పకూలింది. అందుకే దిగివచ్చి చర్చలకు కూర్చున్నారు. ప్రస్తుతం ఇరాన్‌లో 250 శాతం ద్రవ్యోల్బణం ఉంది, వారి కరెన్సీకి విలువ లేకుండా పోయింది" అని ట్రంప్ వివరించారు. ప్రపంచ శాంతి కోసం ఇరాన్ అణ్వస్త్రాలు పొందకుండా అడ్డుకుంటామని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ మాట్లాడుతూ తమ వ్యూహం 'గరిష్ఠ ప్రాణాంతకం'గా ఉందని, ప్రస్తుతం ఇరాన్ నౌకాదళం పూర్తిగా పర్షియన్ గల్ఫ్ అడుగు భాగానికి చేరిందని అన్నారు. విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ దౌత్యానికే తమ మొదటి ప్రాధాన్యమని, అయితే అవసరమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఇరాన్‌తో తుది ఒప్పందం పశ్చిమాసియాలోని విస్తృత దౌత్యంతో ముడిపడి ఉంటుందని 'అబ్రహం ఒప్పందాల' పరిధిలోకి సౌదీ అరేబియా, ఖతార్ వంటి దేశాలు కూడా రావాలని ట్రంప్ ఆకాంక్షించారు.


## మాట తప్పని రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి – ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు. రేవంత్ రెడ్డి కూడా విగ్రహానికి పూలమాల వేసి గౌరవ నివాళులు సమర్పించారు. ఎన్టీఆర్ తెలుగు సినీ రంగంలోనే కాదు.. రాజకీయాల్లో కూడా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. తెలుగు దేశం పార్టీని స్థాపించి ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రిగా పనిచేశారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. అందుకే ఆయనకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ ప్రత్యేకమైన అభిమాన వర్గం ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో స్థానికంగా ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలనే డిమాండ్ వచ్చింది. అప్పట్లో స్పందించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పకుండా ఆ హామీ నెరవేరుస్తామని చెప్పారు. ఇప్పుడు అదే మాట నిలబెట్టుకుని మైత్రివనం చౌరస్తాలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ మహానేతల్లో ఎన్టీఆర్ ఒకరని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఇందిరా గాంధీతో పాటు ఎన్టీఆర్ కూడా జాతి గర్వించదగ్గ నాయకుడని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా తెలుగు జాతికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. రూ.2 కిలో బియ్యం, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మహిళల సంక్షేమం వంటి పథకాల వెనుక ఎన్టీఆర్ స్ఫూర్తి ఉందన్నారు. తెలంగాణలో అనేక మంది నాయకులను రాజకీయాల్లోకి తీసుకువచ్చిన ఘనత కూడా ఎన్టీఆర్‌దేనని తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తి కనిపిస్తుందని, రైతులను రాజులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తూ, ఫ్యూచర్ సిటీ ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

మొదటిపేజీ తరువాయి – అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇక్కడ తయారయ్యే రైళ్లను దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయని అన్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయని అన్నారు. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైళ్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ రైళ్లలో రీజనరేటివ్ బ్రేకింగ్ ఉంటుందని అన్నారు. రైలు బ్రేకులు వేసినప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే ఆధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నామని అన్నారు.

## తెలంగాణకు చంద్రబాబు లాంటి నాయకుడి దిశానిర్దేశం అవసరం



మొదటిపేజీ తరువాయి – మంత్రిగా ఉన్నారని, కానీ తెలంగాణలో విద్యా శాఖకు ప్రత్యేక మంత్రి లేరని విమర్శించారు. తెలంగాణలో 22 ఏళ్లుగా టీడీపీ అధికారంలో లేకపోయినా తాము పార్టీని వీడకుండా జెండా పట్టుకుని నిలబడ్డామని పేర్కొన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. మహానాడులో భాగంగా తెలంగాణ విద్యాభివృద్ధి అనే తీర్మానాన్ని ఆమె ప్రవేశపెట్టారు. ప్రజలకు సామాజిక న్యాయాన్ని దివంగత ఎన్టీఆర్ కల్పిస్తే, ఆ తర్వాత చంద్రబాబు విస్తృత అవకాశాలు ఇచ్చారని పేర్కొన్నారు. నారా లోకేశ్ భవిష్యత్తు నైపుణ్యాన్నితీర్చిదిద్దుతున్నారని అన్నారు. దానిని తెలంగాణకు కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో టీచర్ పోస్టుల భర్తీని పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేయాలని జ్యోత్స్న డిమాండ్ చేశారు.

## బెంగళూరులో లేని గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్

మొదటిపేజీ తరువాయి – ఒక ముగింపునకు వచ్చినట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం (మే 28) తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్ర పగ్గాలను డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించడంతో 77 ఏళ్ల సీనియర్ నేత సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోవడానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం తన నివాసంలో మంత్రులు, సహచరులకు బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ ఏర్పాటు చేసిన సిద్ధరామయ్య.. ఆ తర్వాత గవర్నర్ కార్యాలయానికి వెళ్లి తన రాజీనామా లేఖను సమర్పించనున్నారు. అయితే, గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ బుధవారం రాత్రి కుటుంబ అత్యవసర పని నిమిత్తం ముంబై వెళ్లడంతో, ఈ ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే దానిపై స్వల్ప అనిశ్చితి నెలకొంది. గవర్నర్ అందుబాటులో లేకపోయినప్పటికీ, సీఎం కార్యాలయ సిబ్బంది రాజీనామా లేఖను గవర్నర్ ఆఫీస్‌కు పంపే ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఢిల్లీ వేదికగా మారిన జాతకాలు

ఈ నాటకీయ పరిణామాలకు ముందు బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, కర్ణాటక ఇన్‌ఛార్జ్ రణదీప్ సింగ్ సూర్జేవాలాలతో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ సుదీర్ఘంగా చర్చలు జరిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వయంగా జోక్యం చేసుకుని నచ్చజెప్పడంతో సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకునేందుకు ఒప్పుకున్నట్లు సమాచారం. సిద్ధరామయ్యకు జాతీయ రాజకీయాల్లో పెద్ద పీట వేయడంతో పాటు, రాజ్యసభ బెర్త్ ఇస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చింది. తాను ఇచ్చిన మాట ప్రకారం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని సిద్ధరామయ్య తన అనుచరుడైన సీనియర్ ఎమ్మెల్యే ఆర్వీ దేశ్‌పాండే వద్ద స్పష్టం చేశారు. విధాన సౌధలో నెహ్రూ వర్ధంతి కార్యక్రమానికి హాజరై, కుల గణన నివేదికను స్వీకరించిన అనంతరం సీఎం కార్యాలయ సిబ్బంది ఆయనకు భావోద్వేగంగా వీడ్కోలు పలికారు.

### రాష్ట్రవ్యాప్తంగా హైటెన్షన్

సిద్ధరామయ్య రాజీనామా వార్తలతో కర్ణాటక వ్యాప్తంగా తీవ్ర రాజకీయ దుమారం రేగుతోంది. సిద్ధరామయ్యకు అండగా ఉన్న వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీల (అహింద) కూటమి కాంగ్రెస్ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. సిద్ధరామయ్యను తొలగిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని కర్ణాటక వెనుకబడిన వర్గాల సమాఖ్య హెచ్చరించింది. అటు బెంగళూరులోని సీఎం నివాసం వెలుపల సిద్ధరామయ్య అనుచరులు ఆందోళనకు దిగగా.. మరోవైపు రామనగరతో పాటు బెంగళూరులోని డీకే శివకుమార్ నివాసం వద్ద ఆయన అభిమానులు పటాకులు కాలుస్తూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

### బీజేపీ ఎద్దేవా

ఈ పరిణామాలపై కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర తీవ్రంగా స్పందించారు. మూడేళ్లుగా సిద్ధరామయ్య ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ హైకమాండ్ ఒప్పుకున్నట్లయిందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎవరు ముఖ్యమంత్రి అయినా.. త్వరలోనే కర్ణాటక మధ్యంతర అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లడం ఖాయమని విజయేంద్ర జోస్యం చెప్పారు. 2023 మే నెలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సాగుతున్న సీఎం పీఠం వివాదానికి (రొటేషనల్ సీఎం ఒప్పందం) ఎట్టకేలకు డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టడంతో తెరపడనుండగా, కొత్త సీఎల్పీ నేత ఎన్నిక కోసం త్వరలోనే కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది.

## పాక్‌కు పహల్గాం మాస్టర్‌మైండ్ సైఫుల్లా కసూరి గట్టి వార్నింగ్

మొదటిపేజీ తరువాయి – నేపథ్యంలో ప్రాంతీయ భద్రతా పరిశీలకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పహల్గామ్ ఉగ్రదాడి వెనుక కసూరీయే సూత్రధారి అని భారత నిఘా సంస్థలు భావిస్తున్న విషయం తెలిసిందే. "యూదుల దేశమైన ఇజ్రాయెల్‌ను మనం కూడా అంగీకరించాలని వారు భావిస్తే, అది ఎప్పటికీ జరగదు. ఒకవేళ ఎవరైనా అలా చేస్తే, వారు పాలకులైనా, రాజులైనా సరే.. ఇజ్రాయెల్‌ను అంగీకరించిన వారు నాశనమవుతారు, సర్వనాశనమవుతారు" అని కసూరి తన ప్రసంగంలో స్పష్టం చేశాడు. ముస్లిం ప్రపంచం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇజ్రాయెల్‌ను గుర్తించదని ఆయన పునరుద్ఘాటించాడు.

### సౌదీ–పాక్ ఒప్పందంపై వక్రభాష్యం

తన ప్రసంగంలో పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య 2025లో కుదిరిన రక్షణ ఒప్పందాన్ని కూడా కసూరి ప్రస్తావించాడు. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. "గతంలో పాకిస్థాన్ నుంచి ఇజ్రాయెల్‌కు దూరం 4,000 కిలోమీటర్లు ఉండేది. కానీ ఈ రోజు, పాకిస్థాన్ తన పూర్తి శక్తి, టెక్నాలజీ, వనరులతో శత్రువును నాశనం చేసే సామర్థ్యంతో ఇజ్రాయెల్‌కు కేవలం 400 కిలోమీటర్ల దూరంలో ఉంది" అని కసూరి పేర్కొన్నాడు. ఇస్లామిక్ ప్రపంచానికి పాకిస్థాన్‌ను 'రక్షణ నాయకుడిగా', సౌదీ అరేబియాను 'ఆధ్యాత్మిక, సైద్ధాంతిక నాయకుడిగా' అభివర్ణించాడు. అబ్రహం ఒప్పందాల్లో చేరాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన పిలుపును పాకిస్థాన్ తిరస్కరించిన కొన్ని రోజులకే కసూరి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పడిన తర్వాతే ఇజ్రాయెల్ గుర్తింపు సాధ్యమని ఇస్లామాబాద్ ఎప్పటినుంచో చెబుతోంది. ఇలాంటి దౌత్యపరమైన అంశాలను లష్కరే తొయిబా వంటి ఉగ్రవాద సంస్థలు తమ భావజాల వ్యాప్తికి, ఇస్లామిక్ ప్రపంచ రక్షకులుగా తమను తాము చిత్రీకరించుకోవడానికి వాడుకుంటాయని భారత భద్రతా ఏజెన్సీలు హెచ్చరిస్తున్నాయి.

## లోకేష్ ప్రతిపాదనను ఆమోదిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి – లక్ష్యంగా ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లోకేష్ ప్రతిపాదనను ఆమోదిస్తూ పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు చారిత్రక ప్రకటన చేశారు. బీసీలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తామని ఉద్ఘాటించారు. ఈ వర్చువల్ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ల నుండి, 12 దేశాల నుండి ఏకంగా 24.5 లక్షల మంది హాజరుకావడం ఒక చరిత్ర అని, రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం టీడీపీకే సాధ్యమని చంద్రబాబు అన్నారు.

### కార్యకర్తే పార్టీకి బలం, భవిష్యత్తు

ప్రసంగం ఆద్యంతం చంద్రబాబు కార్యకర్తల త్యాగాలను, సేవలను స్మరించుకున్నారు. "శాశ్వతంగా పార్టీని మోసింది, మోసేది, మోయబోయేది కార్యకర్తలే. వారందరికీ నా పాదాభివందనం. నాపై కార్యకర్తలు, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాను" అని ఆయన భావోద్వేగంతో ప్రసంగించారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేశామని, వారి పిల్లల విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు. "ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ మా లక్ష్యం. నీతి నిజాయితీగా కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా నేను బాధ్యత తీసుకుంటాను" అని భరోసా ఇచ్చారు. మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలిన కార్యకర్తలే తనకు శిరోధార్యమని చెబుతూ, వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు.

### గొడ్డలి పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు

ప్రతిపక్షంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గొడ్డలి పార్టీకి అధికారం పోయింది, ప్రతిపక్ష హోదా పోయింది, అయినా అహంకారం మాత్రం పోలేదు. కుట్రలు, కుతంత్రాలు మానడం లేదు" అని దుయ్యబట్టారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు వంటి విభాగాలుంటే, గొడ్డలి పార్టీకి మాత్రం గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ వంటి ఏడు విధ్వంసక విభాగాలున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని, అదే సమయంలో నాయకులు, కార్యకర్తలు తమ వ్యక్తిత్వానికి మరక అంటకుండా జాగ్రత్తపడాలని హితవు పలికారు. "డబ్బు పోతే సంపాదించుకోగలం, క్యారెక్టర్ పోతే కోలుకోలేం" అని ఆయన నొక్కి చెప్పారు. "గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్" అనేదే మన నినాదం కావాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### ప్రజా పాలనే మా నమూనా

గత పాలనను "పరదాల పాలన"గా అభివర్ణిస్తూ, తమది ప్రజల మధ్య ఉండే ప్రభుత్వమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ నిర్వాకంతో అన్ని వ్యవస్థలూ విధ్వంసం అయ్యాయి. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని రీషెడ్యూల్ చేస్తున్నాం" అని తెలిపారు. "సీఎం అంటే కామన్ మ్యాన్" అనేలా తన పాలన ఉంటుందని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పథకాలు అందుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని, కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు ఏపీకి రావడం "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"కు నిదర్శనమని అన్నారు.

### సంపద సృష్టి – సర్వతోముఖాభివృద్ధి

సంపద సృష్టించి, దానిని ప్రజలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆదాయం లేకుండా అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదు, సంపద సృష్టించి సంక్షేమం అందించడమే టీడీపీ లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఒకటో తేదీనే పెన్షన్, మహిళలకు స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రూ.40 వేల కోట్లతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి–కావేరి అనుసంధానంతో పాటు, గోదావరి నీటిని నల్లమల సాగర్‌కు తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, భవిష్యత్తులో యూనిట్‌కు రూ.1.20 మేర తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. అక్రమ పత్రికలు మెగా డీఎస్సీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, యువతలో అశాంతి సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

### భవిష్యత్ తరాలకు భరోసా

ఈ మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించిన చంద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ప్రతిపాదన మేరకు పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చారిత్రక ప్రకటన చేశారు. యువత భవిష్యత్తు కోసమే ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి నూతన టెక్నాలజీలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని చెప్పారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర పురోభివృద్ధికి టెక్నాలజీ ఎంత అవసరమో, మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మికత కూడా అంతే అవసరమని, ఈ రెండింటి కలయికతోనే "ఆనందాంధ్రప్రదేశ్" సాధ్యమవుతుందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. మహానాడును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.



## కర్ణాటక కాబోయే సీఎం

మొదటిపేజీ తరువాయి – జరగనున్న సీఎల్పీ సమావేశంలో నూతన శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్నారు. ఈ నెల 30న ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసే అవకాశముంది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ ఆస్తుల వివరాలు తెలుసుకుందాం. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన తన అఫిడవిట్‌లో రూ.1,400 కోట్లకు పైగా ఆస్తులను ప్రకటించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన రూ.840 కోట్ల ఆస్తులతో పోలిస్తే 2023 నాటికి భారీగా పెరిగాయి. ఆయన కుటుంబం

పేరు మీద రూ.273.42 కోట్ల విలువైన చరాస్తులు, రూ.1,140.36 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. డీకే శివకుమార్ వ్యక్తిగత స్థిరాస్తుల విలువ రూ.972.65 కోట్లుగా ఉంది. తనకు రూ.263 కోట్ల అప్పు ఉందని డీకే శివకుమార్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తనపై 19 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు.

## ప్రధాని.. మీడియాతో ఎందుకు మాట్లాడరు?

మోదీ మూడు టర్మ్‌ల పాలనా కాలంలో తొలిసారి విదేశీ గడ్డపై చేదు అనుభవం నార్వేలో ఎదురైంది. మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛపై దాడి గురించి మోదీని మహిళా జర్నలిస్టు హెల్లే లింగ్ ప్రశ్నించారు. ఆయన సమాధానం ఇవ్వలేదు. భారత ఎంబసీ అధికారుల మీడియా సమావేశంలోనూ సదరు జర్నలిస్టు అదే ప్రశ్నను అడిగారు. అనంతరం ఈ రెండు విషయాలు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. ఆ తర్వాత నార్వేలో ప్రముఖ పత్రిక 'ఆఫ్టెన్ పోస్టెన్' లో మన ప్రధాని గురించి వివాదాస్పద కార్టూన్ ప్రచురితం కాగా అది కూడా చర్చకు దారితీసింది. మోదీ తీరు, నార్వే పర్యటనలో ఎదురైన అనుభవాలు, జవాబుదారీతనంపై విస్తృత చర్చ జరుగుతున్నది. బీజేపీ పాలనలో దేశంలో మీడియా స్వేచ్ఛ ఎట్లా ఉన్నదో అందరికీ అనుభవంలో ఉన్నదే. మీడియా స్వేచ్ఛలో మన ర్యాంకు 157వ స్థానంలో ఉన్నదని సదరు హెలి లింగ్ చెప్పిన తర్వాత ఆ విషయంపై కూడా రాజకీయ వర్గాలతోపాటు జన సంభాషణల్లో భాగమైంది. ఇక్కడ గమనించాల్సిన విషయాలు రెండు ఉన్నాయి. గతంలో మన దేశ ప్రధాన మం త్రులు చాలామంది విదేశాల్లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రస్తుత ప్రధాన మంత్రి మోదీ మాత్రం విదేశాల్లో కాదు, మన దేశంలో కూడా ఇప్పటివరకు ప్రెస్‌మీట్‌లు నిర్వహించలేదు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశానికి పెద్దగా వ్యవహరిస్తున్న వారు తమ విధానాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉంటుంది. అంతెందుకు ప్రధాన మంత్రులు విదేశీపర్యటనల్లో ఉన్నప్పుడు విమానంలో కూడా మీడియాతో మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. మన్మోహన్‌సింగ్ పీఎంగా ఉన్నప్పుడు విమానంలోనూ మీడియాతో మాట్లాడేవారు.



ఇందిరాగాంధీ కూడా అంతే. మీడియాతో వాజ్‌పేయి సన్నిహితంగా ఉండే వారు. కానీ ఇలాంటి సందర్భాలు పన్నెండేండ్లుగా ఒక్కటైనా లేదు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన స్రవంతి మీడియా వ్యవహరిస్తున్న తీరు గురించి సోషల్ మీడియాలో ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయో చూడొచ్చు. కొంత మంది జర్నలిస్టులపై కేసులు నమోదయ్యాయి. అందులో కొందరిపై దేశ ద్రోహం కేసులు కూడా పెట్టారు. ప్రశ్నించే వారిని టార్గెట్‌గా చేసుకొని సోషల్ మీడియాలో మోదీ అభిమానులు భారీ ఎత్తున ట్రోల్స్ చేస్తున్నారు. ఆర్టికల్ 19, ఆర్టికల్ 21 గురించి పన్నెండేండ్లుగా రాజకీయ శిబిరాల్లో, మీడియా సంస్థల్లో చర్చ జరుగని రోజు లేదు. ఒకప్పుడు ఇందిరాగాంధీ విధించిన ఎమెర్జెన్సీ గురించి బీజేపీ నాయకులు పదే పదే విమర్శిస్తుంటారు. కానీ ఇప్పుడు అంతకు మించిన రోజులున్నాయని విపక్షాలు, ప్రజా హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వాల పని తీరుపై భిన్న కోణాల్లో వార్తలు ప్రచురణ, ప్రసారం అయ్యేవి. కానీ నేడు మోదీ ప్రభుత్వ విధానాల గురించి వివిధ కోణాల్లో వార్తలు ఇస్తున్న సంస్థలు అరుదు. నేషన్ వాంట్స్ నో అంటూ గొంతు చించుకొనే జర్నలిస్టులు కూడా మోదీ మూడోసారి ప్రధాని అయిన తర్వాత ఎందుకో పెద్దగా చించుకోవడంలేదు. ఎవ్వరైనా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వాళ్లపై దేశ ద్రోహులు అంటూ బురదజల్లటం బీజేపీ వర్గాల నిత్యకృత్యం. ఈ తరహా అనారోగ్యకరమైన వాతావరణంపై చాలా మందిలో ఆందోళన కూడా ఉన్నది. మన కంటే చాలా చిన్న దేశాలు మీడియా స్వేచ్ఛలో, మావన హక్కుల పరిరక్షణలో అగ్రభాగంలో ఉన్నాయి. వారి నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలానే ఉన్నది. మన ప్రధాన మంత్రిని పాములు పట్టే వ్యక్తిగా నార్వే పత్రికవేసిన కార్టూన్‌ను భారతీయులుగా వ్యతిరేకించాల్సిందే. అయితే అక్కడి రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోయారనేది కూడా మనం ప్రశ్నించాల్సిందే. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశ ప్రతిష్టను ప్రపంచం ముందు ఇనుమడింప చేసేలా మోదీ వ్యవహరించి ఉంటే బావుండేది కదా అని భారతీయుల అభిప్రాయం. నార్వే, నెదర్లాండ్స్, ఎస్టోనియా, డెన్మార్క్, స్వీడన్ లాంటి దేశాలు పత్రిక స్వేచ్ఛ విషయంలో మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. మన దేశం ఎందుకు 157 వ స్థానంలో ఉందో పాలకులే కాదు బుద్ధి జీవులు కూడా ఆలోచించాల్సిన సందర్భం ఇది.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిఏ ప్రసాద్ కు యువనేత నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు



**కాకినాడ జిల్లా, జగ్గంపేట । అమరావతి । మే 28 (అఖండ భూమి న్యూస్):** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు వేడుకల్లో జగ్గంపేట శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ వ్యక్తిగత కార్యదర్శి పిఏ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి, యువనేత నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్ తో మాట్లాడిన ప్రసాద్, "మహనీయుడు ఎన్టీఆర్ పుట్టినరోజు అయిన మే 28 నా పుట్టినరోజు. గత 35 సంవత్సరాలుగా మహానాడు వేదికగానే నా పుట్టినరోజు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది" అని అన్నారు. లోకేష్ స్పందిస్తూ ప్రసాద్ ను పార్టీలో చాలా సీనియర్ అంటూ అభినందించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కు పిఏ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

**హైలైట్స్:**

- మే 28: ఎన్టీఆర్ జయంతి రోజే ప్రసాద్ పుట్టినరోజు
- 35 ఏళ్ల ఆనవాయితీ: మహానాడు వేదికగానే ప్రతి పుట్టినరోజు వేడుక
- లోకేష్ ప్రశంస: "ప్రసాద్ చాలా సీనియర్" అంటూ కితాబు

## బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో రెండో రోజూ ఘనంగా మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు

పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తామని తీర్మానించిన టీడీపీ శ్రేణులు





**ఏలేశ్వరం, మే 28 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచన మేరకు లారీ యూనియన్ కళ్యాణ మండపంలో మహానాడు-2026 రెండో రోజు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.క్లస్టర్-3 ఇన్‌చార్జ్ బొదిరెడ్డి గోపి,పట్టణ పార్టీ అధ్యక్షుడు మూది నారాయణస్వామి నాయకత్వంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.వర్చువల్ మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడు కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు,ఎన్టీఆర్ ఆశయాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తీర్మానించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య,మీసాల రాజు,వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు,ఎండగుడి నాగబాబు, కోణాల వెంకటరమణ,గట్టిం పెద్దకాపు,మామిడి లలిత,రాయుడు చిన్నా,వైభోగుల సుబ్బారావు,రాతికింది సతీష్,పతివాడ అఖిలేష్, జిత్తుక శ్రీను,శంఖాని బాబ్జి,నీలి త్రిమూర్తులు,గొడత రాజాబాబు, సేనాపతి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 28 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట క్లస్టర్ ఇంచార్జ్ దేవరపల్లి మూర్తి ఆధ్వర్యంలో కాకినాడ రోడ్‌లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్.వి.ఎస్. అప్పలరాజు , జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు జీను మణిబాబు, ఫోన్ టిడిపి అధ్యక్షుడు పాండ్రంగిరాంబాబు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు వేదికగా కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

**వక్తల ప్రసంగాలు:** ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, పేదల పెన్నిధి, అన్నగారు స్వర్గీయ ఎన్టీఆర్ చూపిన బాటలోనే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. యువగళంతో ప్రజల గుండెల్లో నిలిచిన యువనేత నారా లోకేష్ పార్టీకి నూతన జవసత్వాలు అందిస్తున్నారు. జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నాయకత్వం స్ఫూర్తిదాయకం. జిల్లా పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్న జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ సేవలు అభినందనీయం. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## కాట్రావులపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు





**కాకినాడ జిల్లాజగ్గంపేట, మే 28 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాట్రావులపల్లి టీడీపీ అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ, "పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీడీపీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన యుగపురుషుడు ఎన్టీఆర్. సామాన్యుడికి రాజకీయ అవకాశాలు కల్పించడం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటి చరిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో మనమంతా ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం జగ్గంపేట క్షత్రియ పరిషత్‌లో జరుగుతున్న డిజిటల్ మహానాడుకు భారీ బైక్ ర్యాలీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలోసుంకర సీతారామయ్య, కంటే రామారావు, బిక్కిన బాబి, ఏలేటి సత్తిబాబు, వేలేటి ప్రసాద్, శివకోటి బాబ్జి, మారిన శ్రీను, మారిన చిన్న, పేన్నాడ నారాయణరావు,పెన్నాడ ప్రసాద్, కొప్పిరెడ్డి శ్రీను,నూనే రామకృష్ణ, కంటే దొరబాబు, రొయ్య రాంబాబు, లంక సత్తిబాబు, రాయి శ్రీను,బుర్ర చిట్టిబాబు, కంకుపాటి రాజు, పుల్ల చక్రరావు, మిరియాల బుజ్జి, యర్రంశెట్టి రాజు,వెన్న రాంబాబు, పప్పు గణేష్, సూరిమిల్లి సత్తిబాబు, పోలినాటి యజ్ఞశాస్త్రి మింగి చంద్రరావు, నేతి వెంకటరాయుడు, కారిచర్ల సత్తిబాబు, మద్దూరి శ్రీను, కందుల శ్రీను, షేక్ మొగలావలి, రాయుడు శివ బాబు, రాయుడు శ్రీనివాస్, సప్ప దొరబాబు, కుప్పాల కాశి, సప్ప శ్రీను, కానేటి ప్రసాద్, జ్యోతుల రామకృష్ణ, చవాకుల జీయన్న, జోగాడ భీముడు, పోతుల త్రిమూర్తులు, రాజాబత్తుల లక్ష్మీనారాయణ, పోతుల అబ్బాయి, మూతిన అబ్బు, కర్రీ బాబ్జి, కూచిపూడి నాగేష్, చవాకు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వే డుకలు

తెలుగు జాతి ఆత్మగౌరవానికి చిరస్మర ణీయ ప్రతీక ఎన్టీఆర్. ఎమ్మెల్యే కేఈ. శ్యాం కుమార్.









**పత్తికొండ మే 28 (అఖండ భూమి న్యూస్):** నటసార్వభౌముడు,తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక,తెలుగుదేశం పార్టీ వ్య వస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలు గురువారం ఎమ్మెల్యే.కేఈ.శ్యామ్ కుమార్ ఆద్వర్యంలో స్థానిక పత్తికొండ వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలుగుదే శం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి ఎన్టీ.రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్త లు,అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మహా నాడు రెండో రోజు కార్యక్రమాలలో భా గంగా.క్లస్టర్-1 ఇంచార్జ్ బత్తిన లోక్నాథ్ ఆధ్వర్యంలో రమ్య రిసార్ట్ నందు ఏర్పా టు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే పాల్గోని రక్తదానం చేసిన యువతను ప్ర త్యేకంగా అభినందించి వారికి సర్టిఫికె ట్లు అందజేశారు.సమాజ సేవలోయువత ముందుండటం అభినందనీయమని తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో దాదా పు 53 మంది రక్తదానం చేశారు.తదు పరి మద్దికేర మండలంలోని క్లస్టర్-3, క్ల స్టర్-4 మహానాడు శిబిరాలను ఎమ్మెల్యే సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన కా ర్యక్రమాలను పరిశీలించారు.అనంతరం వెల్దుర్తి మండలం,క్రిష్ణగిరి మండలాలలో ఏర్పాటు చేసిన క్లస్టర్-7, 8, 9 మహానా డు శిబిరాలను కూడా పర్యటించారు. సందర్శించిన ప్రతి మహానాడు శిబిరం లో కార్యకర్తల ఉత్సాహం,పార్టీపై ఉన్న అభిమానాన్ని చూసి ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అనే ది కార్యకర్తల చెమటతో నిర్మితమైన పా ర్టీ అని,ఎన్టీఆర్ ఆశయాలను నేటికీ ప్రజ ల్లో నిలబెట్టింది కార్యకర్తలేనని కొనియా డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రాష్ట ముఖ్యమంత్రి నారా చం ద్ర బాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడిగా రాష్ట్ర అభివృద్ధికి నిరంత రం కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రా న్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకె ళ్లే సామర్థ్యం చంద్రబాబు నాయుడు గా రికే ఉందని పేర్కొన్నారు.అలాగే యువ నేత నారా లోకేష్ యువతకు ఆదర్శం గా నిలుస్తూ పార్టీని గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేస్తున్నారని ఎమ్మె ల్యే ప్రశంసించారు.ప్రజల కోసం నిరంత రం పనిచేసే నాయకత్వం తెలుగుదేశం పార్టీకే సొంతమని అన్నారు.మహానాడు సందర్భంగా కార్యకర్తలకు,నాయకులకు ఏర్పాటు చేసిన భోజన సదుపాయాలు, వసతి ఏర్పాట్లు,ఇతర సౌకర్యాలను ఎ మ్మెల్యే స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.మహానాడును విజయ వంతం చేయడానికి శ్రమిస్తున్న నాయ కులు,కార్యకర్తలు,యువతను ప్రత్యేకం గా అభినందించారు.ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ పరిశీలకుడు వడ్డే పోలన్న పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నా రు.అనంతరం ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కు మార్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గు రించి వివరిస్తూ తెలుగుసినీ,రాజకీయ రంగాలలో ఎన్టీఆర్ సృష్టించి,ప్రభంజనం చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొ న్నారు.వెండితెరపై తన అపూర్వ నటన తో కోట్లాది మంది అభిమానుల హృద యాలను గెలుచుకున్న ఎన్టీఆర్,రాజకీ యాల్లో ప్రజాహిత పాలనతో తెలుగు ప్ర జల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచె ప్పారని అన్నారు.పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో ఆయన పోషించిన పాత్రలు తెలుగు ప్రజలమదిలో చిరస్థా యిగా నిలిచాయని తెలిపారు.ము ఖ్యం గా శ్రీరాముడు,శ్రీకృష్ణుడు వంటి దైవిక పాత్రల్లో ఆయన నటన ప్రజల హృద యాల్లో దైవసమాన స్థానం సంపాదిం చిందన్నారు.ఏపాత్ర పోషించినా దాని లో జీవించి ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల ను చేయగల మహానటుడు ఎన్టీఆర్ అ ని కొనియాడారు.1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఎన్టీఆర్ సాధారణ కుటుంబం నుంచి వచ్చి తన అసాధారణ ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతికి గర్వకారణంగా నిలిచార ని తెలిపారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి,ప్రభుత్వ ఉద్యో గాన్నివదిలి కళారంగాన్ని ఎంచుకోవడం ఆయన సంకల్పబలానికి నిదర్శనమ న్నారు.1949లోవిడుదలైన "మనదేశం" చిత్రంతో సినీరంగ ప్రవేశం చేసిన ఎన్టీఆ ర్,అనంతరం అనేక చారిత్రక,పౌరాణిక, సామాజిక చిత్రాలలోఅజరామర పాత్ర లు పోషించి తెలుగుచలనచిత్ర చరిత్ర లో చెరగనిముద్ర వేశారని పేర్కొన్నారు. నటుడిగానే కాకుండా ప్రజానాయకుడి గా కూడా తెలుగు ప్రజలహృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానుభావుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కే ఈ.శ్యాం కుమార్ గుర్తుచేశారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు ఎన్టీఆర్: కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 రెండో రోజు సందర్భంగా గండేపల్లి మండలంలో డిజిటల్ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**కార్యక్రమ వివరాలు:**

- **ఉప్పలపాడు క్లస్టర్:** జడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్‌లో క్లస్టర్ ఇంచార్జ్ అడబాల భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహణ.
- **కే నాయకంపల్లి క్లస్టర్**: జగ్గంపేట మండలం కాట్రావులపల్లి సాయి అలేఖ్య ఫంక్షన్ హాల్‌లో క్లస్టర్ ఇంచార్జ్ పాలకుర్తి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహణ.

పోతుల మోహనరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్‌కు ఇష్టమైన మాంసాహార విందును హాజరైన ప్రతినిధులందరికీ స్వయంగా దగ్గరుండి వడ్డించారు.

**పోతుల మోహనరావు ప్రసంగ ముఖ్యాంశాలు:**

1. ఎన్టీఆర్ స్ఫూర్తి: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు నందమూరి తారక రామారావు. 'కూడు, గుడ్డ, నీడ' నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారు.
2. చంద్రబాబు నాయకత్వం: 44 సంవత్సరాలుగా పార్టీని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్న జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు.
3. యువగళం ప్రభావం: నారా లోకేష్ యువగళం పాదయాత్రతో యువతలో నూతన స్ఫూర్తి రగిలించారు.
4. జగ్గంపేట అభివృద్ధి: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దాదాపు 200 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు.
5. జిల్లా పార్టీ బలోపేతం: కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలీయ శక్తిగా ఎదుగుతోంది.

ఈ కార్యక్రమంలో గండేపల్లి మండలం వైస్ ఎంపీపీ కుంచే రాజా, యర్రంశెట్టి బాబ్జి, కురుకూరి వీర వెంకట చౌదరి, దిడ్డి చిన్న శ్రీను, కుంచే రామకృష్ణ, య ల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు, ఉండవల్లి చందు, బోండా శ్రీను బాబు, బిక్కిన వెంకట్రావు మండల, క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర దశ దిశ మార్చిన యుగపురుషుడు ఎన్టీఆర్,ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు, మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, రాష్ట్ర దశ దిశను మార్చిన యుగపురుషుడు, మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు కొనియాడారు. ఆలమూరు మండలంలోని చెముడులంక, పెదపళ్ల క్లస్టర్లలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు రెండో రోజు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం నినాదాలతో కార్యకర్తలు సభా ప్రాంగణంలో మారుమ్రోగాయి . పార్టీ జెండాలు, కేరింతల మధ్య మహానాడు వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలమైన పునాదులతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజల రాజకీయ చరిత్రలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన మహానాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి పేద ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగు ప్రజల చరిత్రలో ఎన్టీఆర్ ఎప్పటికీ శిఖరాగ్రాన నిలుస్తారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తే టీడీపీకి వెన్నెముక అని కొనియాడారు. కార్యకర్తల త్యాగాలు, అంకితభావం వల్లే పార్టీ దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువనేత నారా లోకేష్ యువతలో కొత్త ఆలోచనలు, రాజకీయ చైతన్యం నింపుతూ పార్టీకి కొత్త శక్తిని తీసుకొస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు చెముడులంక, పెదపళ్ల క్లస్టర్లతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. మహిళలు, యువత, సీనియర్ నాయకులు ఉత్సాహంగా పాల్గొని సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానాడు వేడుకలు ప్రారంభం నుంచి ముగింపు వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగి పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి.మహానాడు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో క్లస్టర్-9 ఇన్‌చార్జులు నాగిరెడ్డి వెంకటరత్నం, మెర్ల గోపాలస్వామి, క్లస్టర్-10 ఇన్‌చార్జులు సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్ కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. భారీ స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేస్తూ మహానాడు వేడుకలను విజయవంతం చేసినందుకు టీడీపీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో నాయకులు, కార్యకర్తలు చూపిన అంకితభావం ఆదర్శనీయమని కొనియాడారు.



# నాతవరం లో ఘనంగా మహానాడు





**నాతవరం గ్రామం మే 28 (అఖండ భూమి న్యూస్):** నందమూరి తారకరామారావు జయంతి మరియు మహానాడు సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గం, నాతవరం మండలం నాతవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల తో నివాళులు అర్పించి అనంతరం మహానాడు వేదిక వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు 103 జయంతి ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు యువ నాయకులు చింతకాయల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని, ఆయనొక వ్యక్తి కాదని ఒక శక్తి అని కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, వృద్ధులకు పెన్షన్లు, మంజూరు చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, పద్మావతి యూనివర్సిటీ స్థాపనతో పాటు.. పాలనను చేరువ చేసేందుకు మండల వ్యవస్థ ఏర్పాటు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత ఆయనదేనన్నారు. అద్భుత నటనతో పాటు, సినిమాల ద్వారా సామాజిక మార్పుకు కృషి చేసిన మహానుభావుడి ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, రాష్ట్ర యస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య,పిఏసియస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, సింగంపల్లి సన్యాసిదేముడు, అంకంరెడ్డి నాని బాబు, తాండవ డిసి మెంబర్ పారుపల్లి దాసు,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్,మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి,మండల తెలుగు యువత అధ్యక్షుడు పోలిపర్తి సాయి, మాజీ పిఏసియస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ,మాజీ డిసిసిబి డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు, ఇటంశెట్టి సీతారాం, బంగారు సూరిబాబు, పినిరెడ్డి పండు, గొల్లు లోవరాజు, చింతకాయల శ్రీను, అంకంరెడ్డి శివ, గవిరెడ్డి శివ,సామర్ల రామారావు, వివిధ పంచాయతీ ల నుండి గ్రామ పార్టీ అధ్యక్షులు,యువత,మహిళలు, కార్యకర్తలు అభిమానులు , తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు





**రేపల్లె ,మే 28 (అఖండ భూమి న్యూస్):** ( సిహెచ్ రాంబాబు రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: అఖండ భూమి న్యూస్) ఈ పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా, అఖండ భూమి న్యూస్ తరపున నేను, సి హెచ్. రాంబాబు, మన సమాజంలోని ప్రతి ముస్లిం సోదరులు , సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుచున్నాను. ఇస్లామీయ సంప్రదాయం ప్రకారం ఆరాధన, త్యాగం మరియు కుటుంబ బంధాల పరిరక్షణకు బక్రీద్ ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ప్రతి ఇంటికి ఆరోగ్యం, శాంతి, ఐక్యత మరియు సంకల్పాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. సామాజిక ఐక్యత. బక్రీద్ మనందరినీ కలిపే, ఒకదానితో ఒకటి మమకారాన్ని బలపరచే వేడుకగా భావించవచ్చు. భక్తి భావనతో కూడిన ఈ పండుగలో పాటు అందరి మధ్య సమభావం, పరస్పర గౌరవాన్ని ప్రోత్సహించడం అత్యవసరం. పేదలకు సహాయం చేయడం తప్పనిసరి. ఈ సమయంలో కలిసి వుంటే మంచిది. కూర్చున్నప్పుడు కుటుంబ సభ్యులు, పెద్దల ఆశీర్వాదం, పిల్లలకు నైతిక విలువలు బోధించడం . కుటుంబ బంధాలను బలోపేతం చేయడానికి ఇది మంచి అవకాసం. శాంతి మరియు సహనము. సమాజంలోని అన్ని మతాలకు పరస్పర గౌరవం ఉండాలి. బక్రీద్ సంధర్భంగా సమాజంలో శాంతి, సార్థక సంభాషణకు దోహదం చేయాలని ఆశిస్తున్నాను. మిత్రులు, బంధువులు మరియు సహకారి మీడియా వర్గాలతో కలిసి పండుగ జరుపుకునే ప్రాంగణంలో నియమాలు, అనుసరించి ఉండటానికి కోరుతున్నాను. పబ్లిక్ ప్లేస్‌లలో, మకాములలో లేదా పెద్ద సమావేశాలలో. ఇలాంటి ఉత్సవాలను మనం ప్రేమ, దయ మరియు సామరస్యంతో జరుపుకుంటే సమాజానికి ఉన్నతమైన ఆదర్శాలు గా ప్రతిబింబిస్తాయి అని అన్నారు.

## కొయ్యూరుకు చేరిన పాఠ్య పుస్తకాలు

విద్యాశాఖ అధికారి "సింహాచలం"



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మే 27 (అఖండ భూమి న్యూస్):** మండలానికి తొలి విడతగా 2026-27 విద్యా సంవత్సరానికి గాను 31,811 పాఠ్య, నోట్ పుస్తకాలు చేరినట్టు కొయ్యూరు మండల విద్యా శాఖ అధికారి సింహాచలం , సి ఆర్ టి పరమేశ్ లు తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా తెలియజేశారు. పాఠ్యాంశాలకు చెందిన 11 రకాల బుక్స్ తో పాటు నోట్ పుస్తకాలు చేరినట్టు తెలిపారు.వీటిలో ఎన్ టి బుక్స్ -31,811 నోట్ బుక్స్ అన్ రూల్డ్ 19,714 , కాగా సింగల్ రూల్డ్ బుక్స్ 18,615 బ్రాడ్ రూల్డ్ బుక్స్ 4642, గ్రాఫ్ రూల్డ్ బుక్స్ గా 2866 పుస్తకాలు ఇప్పటి వరకు మండలానికి చేరినట్టు ఏం ఈ ఓ సింహాచలం, సి ఆర్ టి పరమేశ్ లు తెలిపారు. పాఠశాలల పునః ప్రారంభం నాటికి మండలంలో అన్ని ఆశ్రమ, ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు ఆయా ప్రధానోపాధ్యాయలతో సంబంధించన పుస్తకాలను పంపిణీ చేయనున్నట్టు ఎం ఈ ఓ సింహాచలం ప్రకటన తెలిపారు.

# ముగిసిన మహానాడు



**జి.మాడుగుల, మే 27 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల గ్రామంలో గురువారం మహానాడు వర్చువల్ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వర్గీయ తెలుగుదేశం పార్టీ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, పద్మశ్రీ,డాక్టర్ నందమూరి తారక రామారావు గారి 103వ జయంతిని పార్టీ శ్రేణులు అందరూ ఘనంగా నివాళులర్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య నాయకులైన మండల పరిషత్ అధ్యక్షులు లొంబోరి అప్పలరాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమెల చిట్టిబాబు అలాగే ముఖ్య నాయకులు ఎన్టీ రామారావు గూర్చి కార్యకర్తలకు వివరించడం జరిగింది.తదనంతరం మహానాడు వర్చువల్ కార్యక్రమంలోని అంశాలను స్క్రీన్ ద్వారా పార్టీ శ్రేణులు అందరూ తిలకించి,అందరి సమ్మతితో కొన్ని ముఖ్యమైన తీర్మానాలను చేయడం జరిగింది . ఇందులో 1.మండలంలో గల పార్టీ కి కష్టపడే సీనియర్, జూనియర్ కార్యకర్తల కష్టసుఖాల్లో పార్టీ గుర్తించాలని తీర్మానించారు 2.గిరిజన ప్రాంతంలో గిరిజనులకు గుండె వంటి జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి నిరుద్యోగ సమస్యను రూపుమాపాలని తీర్మానించటమైనది. 3.ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉన్న ప్రస్తుత అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్ ఒకటి లోనే కొనసాగించాలని తీర్మానం చేయడమైనది.4. జి. మాడుగుల మండలంలో మూడు జూనియర్ కాలేజ్ ల నుండి ప్రతి సంవత్సరం సుమారు 900 మంది విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకుని బయటకు వచ్చి డిగ్రీ ప్రవేశాల కోసం పాడేరు, అరకు, చింతపల్లి లో గల డిగ్రీ కాలేజీల్లో సీట్లు దొరకక మధ్యలోనే చదువును చాలామంది విద్యార్థులు ఆపేస్తున్నారని దాన్ని నివారించి నిమిత్తం జిమాడుగులలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. 5 మండలంలో గ్రామాలు సుదూర ప్రాంతాల్లో ఉండడం వలన మద్దిగరువు ఏరియా ప్రాంతంలో వైద్య సదుపాయాలు లేక చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నందున మద్దిగరువు గ్రామంలో జూఎజ ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడమైనది . 6. పార్టీ కార్యకర్తలకు సాధారణ మరణాలను సంభవించిన కూడా రెండు లక్షల రూపాయలు బీమా వచ్చేటట్లు చేయాలని తీర్మానించడం అయినది.7. మండలంలో సిసి ర్యా పులు, రోడ్లు, చెక్డాములు, మంచినీరు పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని తీర్మానించడం అయినది.8. జి. మాడుగుల నుండి విశాఖపట్నం వరకు ఆర్టీసీ బస్సును తిరిగి పునరుద్ధరించాలని తీర్మానించడం అయినది.9. 2007 2008 2009 సంవత్సరంలో ఇల్లు ఇచ్చిన లబ్ధిదారులను తిరిగి వాళ్లలో అర్హులైన వారికి కొత్తగా ఇల్లులు మంజూరు చేయాలని తీర్మానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కిముడు కళ్యాణం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గబ్బాడ శాంతకుమారి,సీనియర్ నాయకులు ఎస్. నాగబ్బాయి, కే. పినయ్య దొర,పి.పింబాబు,కే. బీంబాబు, వి.,చిరంజీవి నాయుడు బాలయ్య దొర, నారాయణ రాజు,బాలకృష్ణ, చిన్న, నితిన్, లక్ష్మణరావు మహిళ నాయకులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ, సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో గొల్లపల్లి బుజ్జి, జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

విజయవంతంగా ముగిసిన క్లస్టర్ 1,2 డిజిటల్ మహానాడు సమావేశాలు

**ఏలేశ్వరం, మే 28 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ఏలేశ్వరంలోని ఎన్ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో మహానాడు-2026 రెండో రోజు వేడుకలను మండల టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.క్లస్టర్ 1 ఇన్‌చార్జి,ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,క్లస్టర్-2 ఇన్‌చార్జి ధనేకుల భద్రరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.వర్చువల్ మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వర్చువల్ క్లస్టర్ సమావేశాల్లో భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ గతంలో మహానాడు ఒకే వేదికపై నిర్వహించబడేదని, ప్రస్తుతం వర్చువల్ విధానంలోరాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులందరూ పాల్గొనేలా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాయకత్వంలో నియోజకవర్గ టీడీపీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఆహ్లాదకర వాతావరణంలో డిజిటల్ మహానాడు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకారావు,పసల సూరిబాబు,కోరుకొండ నూకరాజు,చిక్కాల లక్ష్మణరావు,జిగటాపు సూరిబాబు,పెంటకోట శ్రీధర్,బుద్ధ ఈశ్వరరావు,పలివెల శ్రీనివాస్,అవసరాల సూర్యప్రకాశరావు,సూతి బాబులు,నూకతాటి ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.






# విజయవంతంగా రైతు సంఘం మండ ల మహాసభలు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ.




**పత్తికొండ మే 28 (అఖండ భూమి న్యూస్):** విజయవంతంగా రైతు సంఘం మం డల మహాసభలు జరిగినట్లు ఆంధ్రప్రదే శ్ రైతు సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ సహాయ కార్యదర్శి సిద్దయ్య గౌడ్ లు అన్నారు గురువారం సిపిఎం. పార్టీ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభలు విజయవంతంగా జరిగాయి జిల్లా సహాయ కార్యదర్శి సిద్ద య్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రైతు సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,అధ్యక్షులు జి.రామకృష్ణ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు సిపిఎం పార్టీ కార్యాలయం నుండి నా లుగు స్తంభాల కూడలి వరకు రైతు సం ఘం నాయకులతో కేంద్ర ప్రభుత్వం తీ సుకువచ్చిన ఎరువుల మందు ధరలను తగ్గించాలని జీవోపత్రాలను దగ్ధం చేయ డం జరిగినది.ప్రతినిధుల సభయధా వి ధంగా పార్టీ కార్యాలయంలో కొనసాగిం చడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటకు మద్దతు ధ ర కేటాయించడంలో విఫలమయ్యారని ఎరువుల మందు విపరీతంగా పెంచార ని తెలిపారు అదేవిధంగాపత్తికొండ మం డల కేంద్రంలో హంద్రీనీవా పక్కనే ఉన్న కానీ రైతుల పంటపొలాలకు నీళ్ళు లభించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిద ర్శనం అనే వారు తెలిపారు పత్తికొండ ప్రాంతంలో అత్యధికంగా పండించే పం ట టమాటా అని కావున టమోటా జ్యూ స్ ఫ్యాక్టరీ పనులు వేగవంతం చేసి రైతు లకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు లేనిపక్షంలో భవిష్యత్తు లో రైతులతో రైతాంగ సమస్యలపై మ రింత ఉద్యమాలకు శ్రీకారం చుడదామ ని తెలపడం జరిగినది.ఈ కార్యక్రమాని కి సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వ ర్ రెడ్డి.సిఐటియు నాయకులు రవిచంద్ర ప్రజానాట్యమండలి నాయకులుకాశన్న, రమేషు వివిధ ప్రజాసంఘాల నాయకు లు రైతులుపాల్గొన్నారు.అనంతరం నూ తన మండల కమిటీ ఎన్నుకోవడం జరి గినది మండల అధ్యక్ష కార్యదర్శులుగా సిద్దయ్యగౌడ్,గంగన్న మండల ఉపాధ్య క్ష సహాయ కార్యదర్శిలుగా రంగారెడ్డి, రాముడు,మధు,కారప్ప, రామాంజనే యులు,కౌలుట్ల, రాముడులతో పాటు సుంకన్న,రంగస్వామి, రాముడు,వెంకటే శ్వర్లు,23 సభ్యులతో ఏకగ్రీకంగా కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది.




## ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో ఘనంగా యాళ్ల జగదీష్ జన్మదిన వేడుకలు

ఏలేశ్వరంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ పార్టీ శ్రేణులు



**ఏలేశ్వరం, మే 28 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం పట్టణంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ సిబిఎన్ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ పార్టీ శ్రేణులు,వరుపుల రాజా అభిమానులు,మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.దివంగత వరుపుల రాజా ప్రధాన అనుచరుడిగా,స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు విధేయుడిగా,ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉంటున్న యాళ్ల జగదీష్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దనేకుల భద్రరావు,బస్వా ప్రసాద్, పసల సూరిబాబు,చిక్కాల లక్ష్మణరావు,మైరాల కనకారావు, జిగటాపు సూరిబాబు,పెంటకోట శ్రీధర్,బుద్ధ ఈశ్వరరావు,పలివెల శ్రీనివాస్,అవసరాల సూర్యప్రకాశరావు, సూతి బాబులు,కోరుకొండ నూకరాజు,నూకతాటి ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ వెంకటేశులు కు నివాళి అర్పించిన : పూల శివ ప్రసాద్





**అనంతపురం (ఎబి నెట్వర్క్ ) మే 28 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రజాశక్తి విలేకరి దేవరకొండ నాగార్జున తండ్రి దేవరకొండ వెంకటేశులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జనసేన నాయకులు కాపునాడు శ్రీ సత్య జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ పుట్టపర్తి జనసేన నాయకులు తొట్ల గంగాధర్ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివ ప్రసాద్

## వచ్చేనెల 3 నుంచి శతమానం భవతి మహా యజ్ఞం







**రాజమహేంద్రవరం, మే 28 (అఖండ భూమి న్యూస్):** పరమ పూజ్య గురుదేవులు, శ్రీశ్రీశ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో వచ్చేనెల మూడవ తేదీ నుంచి ఏడవ తారీఖు వరకు శతమానం భవతి మహా యజ్ఞం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి క్షేత్రంలో మీడియా సమావేశంలో స్వామి మాట్లాడుతూ, ఈ మహా యజ్ఞం స్థానిక మహాకాళేశ్వర ఆలయంలో జరుగుతుందన్నారు. మూడవ తేదీ న 2500 మంది మాతృమూర్తుల చే లలిత పారాయణం, నాలుగవ తేదీన విష్ణు పారాయణం, ఐదో తేదీన హనుమాన్ చాలీసా పారాయణం, ఆరవ తేదీన 1100 మంది దంపతులకు శివపార్వతుల కళ్యాణం, ఏడవ తేదీన 1100 మంది దంపతులకు షష్టిపూర్తి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు స్వామి తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలోని 108 గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి గ్రామానికి 10 మంది షష్టిపూర్తి దంపతులను ఎంపిక చేసామన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు మరల సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని భక్తులు, సాధువులు, పీఠాధిపతులు, అఘోరాలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏఐసిసిసి మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మే 28 (అఖండ భూమి న్యూస్):** గురువారం నాడు దోర్నాల పట్టణంలో ఏఐసిసీ జిల్లా సెక్రెటరీ రెవరెండ్ యాలకపాటి ఇశ్రాయేలు అధ్వర్యంలో ప్రైస్ ది లార్డ్ ఫెలోషిప్ ప్రార్థన మందిరంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ చర్చ్ (ూ×జజజ ) దోర్నాల మండల పాస్టర్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ వై ఆదాము, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ బి సురేష్ ఆధ్వర్యంలో మండల గౌరవ అధ్యక్షులు పూర్ణ కంటి యాకోబు, అధ్యక్షులు బొప్పూరి ప్రభుదాసు ఉపాధ్యక్షులు సింగా యేసుదానం, కార్యదర్శి సింగా యేసన్న, ఉప కార్యదర్శి బొప్పురి పీటర్సన్, కోశాధికారి పూర్ణకంటి జేమ్స్, ఈసీ మెంబర్స్ గా గౌతం యల్లయ్య, ఊదర డేవిడ్ సన్నెపోగు ప్రభుదాసు, యూత్ ప్రెసిడెంట్ గా ఎస్ సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ చాట్ల గంగయ్య, దోర్నాల మండలం పాస్టర్స్ యూనియన్ సెక్రెటరీ యం అశోక్ కుమార్, యలకపాటి ప్రేమన్న, సింగ వెంకటేశ్వర్లు, సింగ ఆవులయ్య తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

## డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామికి "ఎన్టీఆర్ సేవరత్న నంది పురస్కారం"




**ఆలమూరు, మే 28 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామిని ప్రతిష్ఠాత్మక "ఎన్టీఆర్ సేవరత్న నంది పురస్కారం" వరించింది. హైదరాబాద్ చిక్కడపల్లి లో జరిగిన ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకల్లో తెలంగాణ శాసన సభ స్పీకర్ మధుసుదనాచారి మరియు ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.సంక్షేమం, సాగునీటి సమస్యల పరిష్కారంలో గోపాలస్వామి అందిస్తున్న నిరంతర సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది.ఎన్టీఆర్ సేవరత్న నంది పురస్కారం అందుకున్న మెర్ల గోపాలస్వామికి పలువురు అభినందనలు తెలిపారు.

## ఎన్టీఆర్ సేవరత్న నంది పురస్కార్ అవార్డు అందుకున్న మెర్ల గోపాలస్వామి ని ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు





**ఆలమూరు, మే 28 (అఖండ భూమి న్యూస్):** సంక్షేమం, సాగునీటి సమస్యల పరిష్కారంలో నిరంతర సేవలకు గుర్తింపుగా డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామిని ప్రతిష్ఠాత్మక "ఎన్టీఆర్ సేవరత్న నంది పురస్కారం" వరించింది. హైదరాబాద్ చిక్కడపల్లి లో జరిగిన ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకల్లో తెలంగాణ శాసన సభ స్పీకర్ మధుసుదనాచారి మరియు ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.ఎన్టీఆర్ సేవరత్న నంది పురస్కారం అందుకున్న మెర్ల గోపాలస్వామికి చొప్పెల్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర సోమన్న,ఆకుల సత్యనారాయణ అనే అన్నవరం,సకుమళ్ళ రాముడు, సకుమళ్ళ చిన్నబాబు, జాంపోలు వెంకట్రావు,ఆకుల ఆనంద రాజు,బళ్ల హరి కృష్ణ,మద్ది సతీష్,గుత్తుల ఆంజనేయులు,కాకిలేటి కృష్ణ,తణుకు రాజు,వెన్న భీమశంకరం,వెన్న సతీష్,మేరేటి శ్రీనివాస్,మెర్ల శ్రీనివాస్,అందే శ్రీనివాస్,సుంకర కామరాజు,రాయుడు లక్ష్మణరావు,మద్ది పట్టాభిరామయ్య, ఆళ్ళ దుర్గారావు, తోరాటి సూరిబాబు,తదితరులు శుభాకాంక్షలు తెలిపి గోపాలస్వామిని మహారాజ టోపితో, గజమాల వేసి ఘనంగా సన్మానించారు.

## మడికి పోలీసుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభినందనలు



**ఆలమూరు, మే 28(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన పోలీసు చింతపల్లి కృష్ణ పరమాత్మ కు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అభినందనలు దక్కాయి. పోలీసు డిపార్ట్మెంట్ ఎంతో నమ్మకస్తుడిగా పేరు పొందిన ఈయనను రాజమహేంద్రవరం విచ్చేసిన పవన్ కళ్యాణ్ వద్ద రెండు రోజుల డ్యూటీ వేసారు. అయితే మంగళవారం కృష్ణ పుట్టిన రోజు అయినప్పటికీ దేవాలయంకు వెళ్లడానికి కూడా వీలులేకుండా పవన్ కళ్యాణ్ వెంట ఉండిపోవాల్సి వచ్చింది. పోలీసులంటే ఎంతో గౌరవించే పవన్ కళ్యాణ్ తన పర్యటన చివర్లో డ్యూటీ చేసిన పోలీసులను అభినందిస్తూ ఉంటారు. ఆ సమయంలో పోలీసు అధికారులు కృష్ణ ను పరిచయం చేయడమే గాక పుట్టిన రోజు అని చెప్పడంతో పవన్ కళ్యాణ్ శు భాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా అభినందించారు. ఈయన గతంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చింతపల్లి కృష్ణ పరమాత్మ గన్ మెన్ గా పనిచేసి మంచి గుర్తింపు పొందారు.

## కుటుంబ వివాదంతో వివాహిత ఆత్మహత్య

**జి.మాడుగుల, మే 27 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం ఎస్.కొత్తూరులో కుటుంబ వివాదం విషాదానికి దారితీసింది. గ్రామానికి చెందిన రొబ్బ లావణ్య (21) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఎన్ ఆర్.జి.ఎస్ మస్తరు డబ్బుల విషయంలో భర్త అన్నతో చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకుంది. అప్పటికే వచ్చిన డబ్బులతో మంచం కొనుగోలు చేసిన నేపథ్యంలో డబ్బులు ఇవ్వాలని అడగడంతో వాగ్వాదం జరిగింది. అనంతరం వారు ఇంట్లో లేని సమయంలో సాయంత్రం లావణ్య ఈ దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలికి మూడేళ్ల కుమార్తె, ఎనిమిది నెలల బాబు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



**జి.మాడుగుల, మే 28 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలోని మజీద్-అల్-నిమృహ మసీదులో బక్రీద్ (ఈద్-ఉల్-హజా) పండుగను ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని సుమారు 200 మంది ముస్లిం సోదర సోదరీమణులు హాజరై ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ మొహమ్మద్ యాకూబ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కుద్బా పట్టించారు. బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి, దైవచింతనకు ప్రతీక అని వివరించారు. ప్రవక్త ఇబ్రహీం చేసిన అత్యున్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పండుగలో భాగంగా ముస్లింలు ప్రత్యేక నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు. సమాజంలో సోదరభావం, ప్రేమ, సమానత్వాన్ని పెంపొందించే పండుగగా బక్రీద్ నిలుస్తుందని మత పెద్దలు పేర్కొన్నారు.

## టీడీపీపార్టీ సీనియర్ నాయకులు కాకర్ల లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానిం చిన పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్



**పత్తికొండ మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశంపార్టీకి ఎన్నో సంవత్సరాలు గా విశిష్ట సేవలు అందిస్తూ పార్టీ బలోపే తానికి కృషి చేస్తున్న పార్టీ సీనియర్ నా యకులు కాకర్ల లక్ష్మీనారాయణ గారిని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా సన్మా నించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన సీనియర్ నాయకుల సేవలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.తె లుగుదేశం పార్టీ స్థాపకులు ఎన్టీఆర్ రా మారావు ఆశయాలనుముందుకు తీసు కెళ్తూ కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచే యాలని పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయు డు,నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, మంత్రి నారా లోకేష్ యువతకు ప్రేరణగా నిలు స్తున్నారని ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమా ర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చం దోలి తిరుపాల్,బిటి.గోవిందు తదితరు లు పాల్గొన్నారు.

## పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన గౌడ విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు జై గౌడ ఆధ్వర్యంలో సన్మానం

జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 28 (అఖండ భూమి న్యూస్):** జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులకు, అలాగే ఇటీవల ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు , ఇతర నాయకులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని కర్షక్ బీఈడీ కళాశాల లో వైభవంగా నిర్వహించబడనుంది. విద్య, సామాజిక సేవ మరియు ప్రజా నాయకత్వ రంగాల్లో ప్రతిభ కనబరిచిన గౌడ బంధువులను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి మాట్లాడుతూ, గౌడ సమాజ యువత విద్యా రంగంలో మరింత ముందుకు రావాలని, అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించడం ద్వారా ఇతరులకు స్ఫూర్తిగా నిలపాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఇటీవల గ్రామాలు, పట్టణాల్లో ప్రజా సేవకు ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజా ప్రతినిధులను సన్మానించడం ద్వారా సమాజ ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌడ బంధువులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమ ఏర్పాట్లలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, నరేష్ గౌడ్, కరోల్ల శేఖర్ గౌడ్, అంకన్న గారి గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు.

## దోమకొండలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో బక్రీద్ పండగ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈద్గాల వద్దకు చేరుకొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దోమకొండ లో హిందువులు తో కలిసి ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ కరచాలనం చేశారు. అనంతరం అందరికీ ఆహ్వానించి తీపి పదార్థాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఐరేని నరసయ్య , అనంతరెడ్డి, ఆశ బోయిన శ్రీనివాస్ , తీగల తిరుమల గౌడ్, ఆబ్రబోయిన స్వామి, అండెం శంకర్ రెడ్డి , నల్లపు శ్రీనివాస్ , సీతారాం మధు, బొమ్మర్ శ్రీనివాస్ ,కదిరే గోపాల్ రెడ్డి, ఆబ్రబోయిన రాజేందర్ , అప్పుడు అబ్రబోయిన రాజు, మల్లేష్ యాదవ్, షమ్మీ, నహిం, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో ముస్లిం సోదరులకు రవాణా చార్జీలు అందిస్తున్న కలెక్టర్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ పండుగ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రవాణా సేవలను అందిస్తున్న ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. పండుగ సమయంలో కూడా వరి ధాన్యం రవాణా సేవలను నిరంతరాయంగా కొనసాగిస్తూ రైతులకు సహకరిస్తున్న డ్రైవర్ల సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన డ్రైవర్ల సేవలను అభినందిస్తూ వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణాదారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నా శివ,పర్వత సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

అన్నవరం మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

యాళ్ల జగదీష్ తో కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపిన నాయకులు



**మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని శంఖవరం మండలం అన్నవరంలో డిజిటల్ మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు.క్లస్టర్-7, క్లస్టర్-8 ఇంఛార్జులు వెన్నా శివ,పర్వత సురేష్ ఆధ్వర్యంలో అన్నవరంలో జరిగిన మహానాడు రెండో రోజు మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్ మాట్లాడుతూ మే 28 కేవలం ఎన్టీఆర్ జన్మదినం మాత్రమే కాదని, తెలుగుజాతి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటిచెప్పిన చారిత్రాత్మక రోజు అని పేర్కొన్నారు."సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతంతో ఎన్టీఆర్ రాజకీయాల్లో కొత్త మార్పుకు శ్రీకారం చుట్టారని, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తన లక్ష్యంగా కృషి చేశారని కొనియాడారు.సినీ రంగంలో అపార ఖ్యాతి గడించిన ఎన్టీఆర్,రాజకీయాల్లోనూ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మహానేత అని అన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజలకు కొత్త ఆత్మవిశ్వాసాన్ని అందించిన ఎన్టీఆర్ ఆశయాలను, పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.యువనేత నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత ఆధునిక ఆలోచనలతో ప్రజలకు చేరువవుతోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్,వీర్ల సూరిబాబు,గాబు కృష్ణ మూర్తి,బద్ది రామారావు,రమణ, ఉల్లి వీరభద్రరావు,ఓలేటి లక్ష్మీనారాయణ,సాదనాల లక్ష్మీబాబు,రాజాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చీడిగుమ్మలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ: ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పీకర్ అయ్యన్న

ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక.. వ్యక్తి కాదు ఒక మహా శక్తి: స్పీకర్ అయ్యన్న

రెండేళ్లలో గొలుగొండ మండలానికి రూ.44.20 కోట్లు.

లి-చీడిగుమ్మల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం





**గొలుగొండ మే 28 (అఖండ భూమి న్యూస్):** నందమూరి తారకరామారావు జయంతి మరియు మహానాడును పురస్కరించుకుని గొలుగొండ మండలం, చీడిగుమ్మల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి గోవిందు మరియు స్థానిక యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న స్పీకర్‌కు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని, ఆయనొక వ్యక్తి కాదని, ఒక అద్భుత శక్తి అని కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం, వృద్ధులకు పెన్షన్లు, పెంకుటిళ్లు మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మహిళా సాధికారతకు ఎన్టీఆర్ వేసిన పునాదులను గుర్తు చేస్తూ ఆస్తిలో మహిళలకు సమాన హక్కు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, పద్మావతి యూనివర్సిటీ స్థాపన వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అలాగే పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మండల వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. సినిమాల ద్వారా సామాజిక మార్పుకు కృషి చేస్తూ, అద్భుత నటనతో మెప్పించిన ఆ మహానుభావుడి ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం అంకితభావంతో పనిచేస్తుందని స్పీకర్ స్పష్టం చేశారు. ఇదే వేదికపై నుండి నియోజకవర్గ మరియు గ్రామ అభివృద్ధి పనుల వివరాలను స్పీకర్ ప్రజలకు వివరించారు. గత రెండేళ్ల కాలంలో గొలుగొండ మండలానికి మొత్తం 353 పనుల నిమిత్తం రూ.44.20 కోట్లు మంజూరు చేశామని ఆయన తెలిపారు. చీడిగుమ్మల గ్రామంలో 1983లో విద్యుత్ సౌకర్యం కల్పించినప్పటి నుండి నేటివరకు హౌసింగ్, మంచినీటి ట్యాంక్, రోడ్లు, శ్మశాన వాటిక, జెడ్పీ పాఠశాల తదితర ఎన్నో సదుపాయాలను కల్పించామన్నారు. గ్రామంలో రూ.1.93 కోట్లతో పిహెచ్సి భవన నిర్మాణం చేపట్టడంతో పాటు ముస్లిం కమ్యూనిటీ హాల్ మసీదు కోసం రూ.20 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. అలాగే గత రెండు సంవత్సరాలలో చీడిగుమ్మల గ్రామంలో రూ.1.50 కోట్ల వ్యయంతో 22 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో మండల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 31న ఖర్షక బిఈడి కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశానికి స్వచ్ఛందంగా తరలి రావాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,; మే 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 31న కర్షక బి.ఎడ్ కళాశాలలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని జల సాధన సమితి జిల్లా కన్వీనర్ వై. వెంకట్రాంరెడ్డి, ఫిరంగి రాజేశ్వర్, రవి లు అన్నారు. గురువారం దోమకొండ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడారు. కామారెడ్డి ప్రాంతానికి గోదావరి జిల్లాలో తీసుకురావాలని ఉద్దేశంతో గత 20 సంవత్సరాలుగా మనం ప్రయత్నాలు చేస్తున్న గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల కార్యక్రమంలో భాగంగా సెవెంత్ లింకు కెనాల్ అని ప్రకటించి ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కాళేశ్వరం ప్రాజెక్టు పేరును 21, 22 లింకు కెనాల్ ను మన ప్రాంతానికి గోదావరి తరలిస్తామని అప్పట్లో ప్రకటించారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దీనిపై దృష్టి కేంద్రీకరించకపోవడంతో ఈ ప్రాంత ప్రజలకు శాపంగా మారిందన్నారు. ఈ విషయంపై కామారెడ్డి సాధన సమితి తరపున రెండుసార్లు క్షేత్రస్థాయిలో పర్యటన జరిపి అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. దీనిపై ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ కు విన్నపించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కలని నిజం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ విషయంపై జన సమీకరణతో షబ్బీర్ అని కలిసి విన్నపించాలని నిర్ణయించారు. ఈనెల 31న వచ్చే ఆదివారం కామారెడ్డి స్థానిక కర్షక బీఎడ్ కాలేజ్ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలతో పాటు అన్ని రాజకీయ పార్టీల సలహాలు, సూచనలను తీసుకొని ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఈ ప్రాంత ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులు, రైతులు, రైతు సంఘాలు, ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐరన్ నర్సయ్య, ఆశ బోయిన శ్రీనివాస్, బొమ్మర శ్రీనివాస్, అనంతరెడ్డి, పాలకుర్తి శేఖర్, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి మండల కేంద్రంలో "కన్నీటి"కష్టాలు

ఎస్టీ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్యతో రోడ్డెక్కిన ప్రజలు



**బెల్లంపల్లి మే 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలో రోజురోజుకు ప్రజా సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని ప్రజలు తెలిపారు.నీరు అందక మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.తాగునీటి కోసం రోజంతా ఎదురు చూడాల్సి వస్తోందని,వంద రోజుల ఉపాధి పనులకు కూడా వెళ్లలేకపోతున్నామని మహిళలు వాపోయారు.బోరు నీరు తాగడానికి పనికిరాక ఇతర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కాలనీలో పైపులైన్‌లు ఉన్నప్పటికీ,తమకు కేటాయించిన లైన్లకు ఇతరులు అక్రమంగా కనెక్షన్లు ఇచ్చి నీటిని మళ్లిస్తున్నారని ఆరోపించారు.కొన్ని చోట్ల మోటర్లు బిగించి నీటిని పూర్తిగా తీసుకోవడశీతో తమకు నీరు అందడం లేదని తెలిపారు.ఈ సమస్యలపై సర్పంచ్, కార్యదర్శులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ,చూస్తాం,పరిష్కరిస్తాం అని చెప్పి కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కాలనీలో డ్రైనేజీ సమస్య కూడా తీవ్రమైందని తెలిపారు.డ్రైనేజీ పూడికలు తొలగించేందుకు సిబ్బంది వచ్చినా పూర్తిస్థాయిలో పని చేయకుండా వెళ్లిపోతున్నారని ఆరోపించారు.డ్రైనేజీ మూసుకుపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తోందని, దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.మురికి నీరు నిల్వ ఉండడం, దోమల తీవ్రత పెరగడంతో ఒక కుటుంబం పూర్తిగా మృతి చెందిందని స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా అన్యాయం జరిగిందని స్థానికులు ఆరోపించారు. కాలనీలో సుమారు 100 నుంచి 150 కుటుంబాలు ఉండగా కేవలం రెండు ఇండ్లు మాత్రమే కేటాయించడం అన్యాయమని మండిపడ్డారు.ఇల్లు ఉన్నవారికే మళ్లీ ఇండ్లుకేటాయించారని,ఇందులో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.తమ ఇళ్ల దయనీయ పరిస్థితిని స్థానిక మీడియాకు చూపిస్తూ బాధ వ్యక్తం చేశారు.ఓట్లు వేయించుకునే వరకు మాత్రమే నాయకులు గుర్తుపెట్టుకుంటారన్నారు.తర్వాత మమ్మల్ని గాలికి వదిలేస్తున్నారు.అంటూ మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు.నీటి బిందెలతో రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు.ప్రజల తరపున మాజీ సర్పంచ్ మంగయ్య మాట్లాడుతూ..పార్టీ ఏదైనా సరే ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ఎస్టీ కాలనీలో నెలకొన్న నీటి, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజలకు అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలని కోరారు.తమ కాలనీలో శాశ్వత పరిష్కారంగా వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయాలని,డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు...

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించాలి...!



టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య

**ప్రతినిధి కురుపాటి గణేష్ హైదరాబాద్ మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి చామల కిరణ్ కుమార్ రెడ్డి సమర్థ నాయకుడని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ డిపార్ట్మెంట్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య అన్నారు..యూత్ కాంగ్రెస్ స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజానాయకుడిగా ఎదిగారని తెలిపారు..భువనగిరి పార్లమెంట్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామస్థాయి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు..ఎంపీగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో చురుకుగా వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పులిగిల్ల బాలయ్య తెలిపారు..బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై ధైర్యంగా గళమెత్తిన నాయకుడిగా చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు..ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ యువతకు చేరువైన నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు..అలాంటి నాయకుడిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు...

# టిఎన్టియూసీ కార్యాలయజంలో ఎన్టిఆర్ జయంతి వేడుకలు






**బెల్లంపల్లి మే 28 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ 103వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతిని జరుపుకోవడం జరిగిందని టిడిపి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మని రామ్ సింగ్ తెలిపారు.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి తీసుకువచ్చి రికార్డు సృష్టించడమే కాకుండా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారికి రాజకీయ అవకాశాలు కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.

**ఆయన పార్టీ ఆవిర్భావం కంటే ముందు చేసిన వాగ్దానాలను గెలిచిన తర్వాత రెండు రూపాయలకు కిలో బియ్యం,**

మద్యపాన నిషేధం,పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు,మండల వ్యవస్థ పునరుద్ధరణ జనతా వస్త్రాలు నిత్యవసర సరుకులు రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అలాగే సింగరేణిలో 1985లో పరుగు పందెం ద్వారా నిరుద్యోగ యువకులకు పరుగుపందెం ద్వారా 35 నుంచి 40,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఒక్క నయా పైసా తీసుకోకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించినటువంటి మహానుభావుడన్నారు.ఎన్టీఆర్ సింగరేణి నీ ఫర్ లోకి పోకుండా కాపాడి కార్మికులకు 10శాతం లాభాల వాటా కూడా ఇచ్చినటువంటి ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుది.ఇప్పటికీ సింగరేణిలో కార్మికులు 32 శాతం లాభాల వాటా తీసుకుంటున్నారు బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు మహిళాలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు బడుగు బలహీన వర్గాలకు సొంత ఇంటి పథకం అమలు చేసి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినటువంటి మహానుభావులు ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఇప్పటికైనా కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య సింగరేణి లో ప్రైవేటీకరణ రద్దు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలి గెలిచిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు కొత్త బొగ్గు గనులను తెరిచి బొగ్గువేలపు పాటలు పాల్గొనకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావులను ఏర్పాటు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించాలన్నారు.ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి నిజాయితీని నిరూపించుకోవాలని తెలుగుదేశం పార్టీ టిఎన్టిసి నాయకులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు టి.మణి రామ్ సింగ్,ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య,సిహెచ్ రమేష్ తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు ఆర్ గంగాధర్ గౌడ్,జిల్లా నాయకులు ఓ జీవరత్నం,ఎస్.కె అస్గర్ బాషా,ఎండి. యాసీన్,ఎం.రాజయ్య పుల్లూరి భూషణ్,బి.సత్యనారాయణ,మాదాసి గోపాల్,పి.రాములు,తివారి,గైని తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

# బక్రీద్ పండగ విశ్వాసం, త్యాగం, కరుణ, మానవత్వం విలువలను గుర్తుచేస్తుంది

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం కామారెడ్డి ఈద్గాలో పాల్గొన్నారు. పవిత్రమైన బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి పట్టణంలోని కోర్టు ఆవరణలో గల ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఈద్-ఉల్-అజ్హా పండుగ విశ్వాసం, త్యాగం, కరుణ, మానవత్వం వంటి గొప్ప విలువలను సమాజానికి గుర్తు చేస్తుందని అన్నారు. ప్రతి ఇంటిలో శాంతి, సంతోషం, ఐశ్వర్యం, సౌభ్రాతృత్వం నిండాలని ఆకాంక్షించారు. సమాజ సేవ, ఐక్యత, సోదరభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కుల గణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అన్నారు బీజేపీ రాజ్యాంగ విరుద్ధమైన చర్యలపై ధ్వజం ఎత్తారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలనే ప్రతిపాదనకు మద్దతు తెలిపారు. కుల గణన మరియు ఎస్.ఐ.ఆర్ (సార్) పై దేశంలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాలు, కుల గణన ప్రాధాన్యతపై వివరంగా మాట్లాడాతూ. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన (సెన్సస్) ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కుల గణన అత్యంత కీలకం. దీనిపై స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి" అని ఆయన ఆదేశించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై షబ్బీర్ అలీ గారు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను అక్రమంగా తొలగిస్తూ దేశ మనుగడకే ప్రమాదం తెచ్చేలా, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్రాలపై ఒత్తిడి,బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలలో ఎలక్షన్ కమిషన్‌పై ఒత్తిడి తెచ్చి, 'సార్' పేరుతో లక్షలాది ప్రతిపక్ష ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగిస్తున్నారని మండిపడ్డారు. ఇందుకు బెంగాల్, అస్సాం, బీహార్ రాష్ట్రాలే ఉదాహరణలు. పశ్చిమ బెంగాల్‌లో అధికారం దక్కించుకోవడం కోసం ఏకంగా 95 లక్షల ఓట్లను తొలగించారని, అలాగే బీహార్ రాష్ట్రంలోనూ ఇదే తరహాలో ఓట్లను తొలగించి అక్రమంగా ఎన్నికల్లో గెలిచారని ధ్వజమెత్తారు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధ చర్యలకు అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు, ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండి, తమ వివరాలను అందిస్తూ ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలని మరియు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గంగా-జమునా తహజీబ్ వర్ధిల్లాలి -- గోవుకు మద్దతు భారతదేశం ఎంతో కాలంగా 'గంగా-జమునాతహజీబ్' భిన్నత్వంలో ఏకత్వం అనే సాంప్రదాయంతో వర్ధిల్లుతోందని అయితే మతతత్వ బీజేపీ పార్టీ ప్రజల మధ్య విద్వేషాలు రేపి, సమాజాన్ని విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు. అలాగే, ఆవును దేశ జాతీయ జంతువుగా (నేషనల్ అనిమ ) ప్రకటించాలని దేశ ముస్లిం మత పెద్దలు కోరగా, మహమ్మద్ అలీ షబ్బీర్ దానికి సంపూర్ణ సమర్థన తెలుపుతూ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ లౌకికత్వానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేస్తూ, భారతీయులందరూ ఒకటే. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా దేశాభివృద్ధికి పాటుపడాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మత పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక,విశ్వవిఖ్యాత,రాజకీయ దిక్సుసి.ఎన్టీఆర్

ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక,విశ్వవిఖ్యాత,రాజకీయ దిక్సుసి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ మహానేత నందమూరి తారకరామారావు అని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనం నిర్వహించారు.పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు,నియోజకవర్గ పరిశీలకుడు,కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి భారీ గజామాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాలు గడిచిన తెలుగు జాతి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అని,రాజకీయాలలో నూతన ఓరవడిని సృష్టిస్తూ విలువలతో కూడిన పాలనకు నిజమైన నిర్వచనం చాటిచెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకొని వచ్చి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ సాధికారిక కల్పించిన నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాడని చెప్పారు.పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి,ముఖ్యంగా రెండు రూపాయలకు కేజీ బియ్యం పథకం అమలు చేసి పేద ప్రజల ఆకలితీర్చి దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని అన్నారు.ప్రజా సంక్షేమ పరిపాలన అందించి,పేద ప్రజల ఇళ్లల్లో వెలుగులు నింపి ప్రతి పేదవాడి గుండెల్లో శాశ్విత స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు ఎన్టీఆర్ అన్నారు.ఆ మహనీయుడు చూపిన మార్గంలో నడుస్తూ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నారని అన్నారు.అనంతరం రెండో రోజు డిజిటల్ మహానాడు వేడుకలలో పాల్గొని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా నేతల ఉపన్యాసాలు వీక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు చేకూరి సుబ్బారావు,మండల టిడిపి కన్వీనర్ చిట్యాల వెంగళ రెడ్డి,నాయకులు కందుల నారాయణ రెడ్డి, పెరుమాళ్ళ మల్లికార్జున రావు,కేసనపల్లి మల్లికార్జున,మంత్రు నాయక్,తోట మహేష్ నాయుడు,చిదేళ్ళ నాగేశ్వరరావు,సత్యనారాయణ గౌడ్,మస్తాన్ వలి,సుబ్రహ్మణ్యం,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల మధ్య విద్యా చైతన్యం చెర్లొ తండా

కొండ సరిహద్దులో ఉపాధి హామీ పనుల వద్ద ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్



**యర్రగొండపాలెం మే 28 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు ఆంజనేయులు పిలుపు వైపాలెం మండలం చెర్లొ తండా గ్రామం కొండ సరిహద్దు ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడిన ఆంజనేయులు, తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, తల్లికి వందనం,యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన వంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల కోసం అధికంగా ఖర్చు చేసే డబ్బును ఆదా చేసుకుని, భవిష్యత్తులో పిల్లలు ఉన్నత చదువులు చదివే సమయంలో లేదా ఇతర అవసరాలకు ఉపయోగించుకోవచ్చని తల్లిదండ్రులకు వివరించారు. ఎదురింటి , పక్కంటి వారు లాగా గొప్పలకు పోకుండా పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, శ్రీనివాస్, రవి, చెన్నకేశవ స్వామి, బాబుల్ నాయక్,పిట్టా శ్రీను పాల్గొన్నారు. అలాగే సి అర్ పిలు కోటేశ్వరరావు, చెన్నకేశవులు పాల్గొని తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

# యాళ్ళ జగదీష్ పుట్టినరోజు సందర్భంగా గవిరెడ్డి గురునాధ్ అన్నదాన కార్యక్రమం



**రౌతులపూడి, మే 28 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గం సీబీఎన్ ఆర్మీ కో-ఆర్డినేటర్ యాళ్ళ జగదీశ్ పుట్టినరోజు సందర్భంగా రౌతులపూడిలో యాచకులు మరియు పేదలకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఒ కాకినాడ పార్లమెంట్ ఎక్స్-అఫిషియో మెంబర్ గవిరెడ్డి గురునాధ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మా అభిమాన నేత యాళ్ల జగదీష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా!మాచారెడ్డి మండలంలోని లచ్చపేట మహాబాల రైస్ మిల్ లక్ష్మీరావులపల్లి ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ కలిసి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోళ్లు, అన్‌లోడింగ్ ప్రక్రియ, రవాణా ఏర్పాట్లను సమీక్షించారు. ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా డ్రైవర్ల కొరత లేకుండా రవాణా కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ ఇటీవల రవాణాదారులతో సమావేశం నిర్వహించి, నిరంతర రవాణా సేవలు కొనసాగించాలని ఆదేశించారు. వరి రవాణాలో పాల్గొంటున్న డ్రైవర్ల సేవలను అభినందిస్తూ, ముఖ్యంగా మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన డ్రైవర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. జిల్లా యంత్రాంగం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రవాణాదారులు, డ్రైవర్లు అభినందిస్తూ,వరి ధాన్యం సకాలంలో తరలింపునకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణాదారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

యం. రాజేష్ చంద్ర...

ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 28 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర పండుగను ప్రజలందరూ శాంతి, సామరస్య వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈద్గాకు ప్రార్థనల నిమిత్తం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలు, మరియు పార్కింగ్ వసతులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని అన్ని ఈద్గాలు మరియు మసీదులలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, విజయవంతంగా ముగిశాయని ఎస్పీ తెలిపారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లాలోని ముఖ్య ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, నిరంతర పెట్రోలింగ్ (గస్తీ) కొనసాగించామని ఎస్పీ వివరించారు. ప్రజలు ఒకరికొకరు సహకరించుకుంటూ, సోదరభావంతో శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు.

# రానున్న ఎన్నికల్లో గొడ్డలిపార్టీ అరాచకాలపై అప్రమత్తం గా ఉండాలి

విజయవంతంగా ముగిసిన మహానాడు రెండో రోజు సభ

మహానాడు పాడేరు నియోజకవర్గ అబ్జర్వర్ "కొణతాల రత్నకుమారి "



**మే 28 (అఖండ భూమి న్యూస్):** వచ్చే ఎన్నికల్లో గొడ్డలి పార్టీ సృష్టించే నీచ రాజకీయాలు అరాచకాలు పట్ల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుర్తించి అప్రమత్తంగా ఉండాలని మహానాడు సభ పాడేరు నియోజకవర్గం అబ్జర్వర్ కొణతాల రత్నకుమారి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గురువారం మండల కేంద్రంలో వెలుగు కార్యాలయంలో నిర్వహించిన మహానాడు రెండవ రోజు సభ ఘనంగా ముగిసింది. పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలుజరుపుకున్నారు. ఏజెన్సీ మారు మూల ప్రాంతాలలో రోడ్లు నిర్మించాలని, రాష్ట్రానికి ఏకైక రాజధాని అమరావతి అని, మారుమూల గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పిస్తూ, నాణ్యమైన విద్య అందించాలని ఈ సభలో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, క్లస్టర్ ఇంచార్జ్ లు బోనంగి సత్యవతి.ఎస్ మీనా,కో-ఆపరేటివ్ చైర్మన్ సాంబశివరావు . గర్రెంగి రాజేశ్వరి. బండారు సామమూర్తి. బంటు లక్ష్మణ్. మేడిపోయిన సత్తిబాబు, అనిశెట్టి చిరంజీవి. మాజీ జెడ్పిటిసి గాడి శ్రీరామ్ మూర్తి. మాజీ సర్పంచ్ పిటా సింహాచలం. శ్యామల వరలక్ష్మి. లోత సింహాచలం. మరియు అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం సిపిఎం పార్టీ నాయకు లపై ఈడి పేరుతో వేధింపులను ఆపాలి




**పత్తికొండ మే 28 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం సిపిఎం పార్టీ నాయకు లపై ,కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరై విజయం ఈడి దాడులు చేయటాన్ని ఆ పాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు కేవలం ప్రభుత్వా న్ని ప్రజా వ్యతిరేక విధానాల అవలంబి స్తున్న ప్రభుత్వాలను విమర్శించినందు వల్లే కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కుటుం బ సభ్యుల పైన మీడియా అధికారులు దాడి చేయడానికి ఆపాలని కేంద్ర ప్రభు త్వం ఎవరైతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వారిపైన కేంద్ర దర్యాప్తు సం స్థలైన ఈడి,సిబిఐ అధికారులతో దాడి చేయించి ప్రతిపక్ష నాయకులు భయ భ్రాంతులను చేసి లొంగదీసుకోవడానికి ప్రయత్నం చేస్తుందని అందులో భాగం గానే కేరళ మాజీ ముఖ్యమంత్రి అతని అనుచరుల పైన వీడియా అధికారులు దాడి చేశారని ఇప్పటికే ఈ దేశంలో అనే క రాష్ట్రాల్లో బిజెపికి వ్యతిరేకంగా ఉన్న టువంటి ప్రతిపక్ష రాజకీయ పార్టీలను టార్గెట్ చేసుకొని వారిని దర్యాప్తు సంస్థ లతో దాడులు చేయించి తమ పార్టీలోకి చేర్చుకొని ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా కేంద్రప్రభుత్వం ప్రయత్నం చే స్తుందని వెంటనే ఆపాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టా ల్సి హెచ్చరించారు,కార్యక్రమంలో సిపీ ఎం పార్టీ నాయకులు రంగారెడ్డి,దస్తగిరి, గోపాల్ ,సిద్దయ్య గౌడ్,ప్రజాసంఘాల నాయకులు సిఐటియు కార్యదర్శి రవి చంద్ర,కాశన్న,మధు,ఉరుకుందు,చంద్ర, రాజుల,కారప్ప,మహబూబ్ బాషా, రామాంజనేయులు,గంగన్న,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కొమ్మిక ప్రాంతంలో పెద్ద పులి సంచారం

అప్రమత్తంగా ఉండాలంటూ రెవెన్యూ అధికారులు హెచ్చరిక.



**కొయ్యూరు, అల్లూరు జిల్లా మే 28 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కొమ్మిక పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం ఉన్నట్టుగా ఉన్న సమాచారం మేరకు ఆయా ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రెవెన్యూ అధికారులు ఒక ప్రకటనలో హెచ్చరిక చేస్తున్నారు. ఈ మేరకు మండల తహసీల్దార్ మురళీబాబు కొమ్మిక, కంఠరాం,బాలారం,చింతలపూడి, తదితర పంచాయితీల రెవెన్యూ విలేజీ అసిస్టెంట్స్ కు పులి సంచార సమాచారంపై తగిన ఆదేశాలు జారీ చేసినట్టు రెవెన్యూ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు సోమలింగం తెలియజేశారు. ఫారెస్టు ఉన్నతాధికార్లు రెవెన్యూ శాఖ అధికార్లు కు ముందస్తు సమాచారం, సూచనపై కొయ్యూరు మండలంలోని పలు గ్రామాల సరిహద్దుల్లో పులి సంచారంపై ఈ ప్రాంతంలో తిరుగుతుందని కొమ్మిక గ్రామానికి చెందిన వ్యక్తి కి కనిపించిన సమాచారాన్ని తహసీల్దార్ కు తెలియజేసిన నేపథ్యంలో ఆయా ప్రాంత ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని వి ఆర్ ఓ సోమలింగం ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏ ఒక్కరు సింగల్ గా తిరగ వద్దని, మీ వ్యవసాయ పనుల మీద మీరు వెళ్ళవద్దని తెలియజేస్తున్నారు.ఈ ముందస్తు సమాచారాన్ని గ్రహించి ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎవరూ వెళ్లలేదని వి ఆర్ ఓ సోమలింగం ఈ ప్రకటనలో తెలియజేశారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా యాళ్ల జగదీష్ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి బుజ్జి,వెన్నా శివ,పర్వత సురేష్,కీర్తి సుభాష్,శెట్టిబత్తుల వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహణ



**ప్రత్తిపాడు, మే 28 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గం వ్యాప్తంగా దివంగత నేత వరుపుల రాజా ప్రధాన అనుచరుడు,ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ విధేయుడు యాళ్ల జగదీష్ జన్మదిన వేడుకలు ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.డిజిటల్ మహానాడు కార్యక్రమాల్లో భాగంగా జరిగిన ఈ జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణుల ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఏలేశ్వరం మండలంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాళ్ల జగదీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా అన్నవరంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వత సురేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతిపాడులో మాజీ ఎంపీటీసీ శెట్టిబత్తుల వీరబాబు,యువ నాయకుడు శెట్టిబత్తుల నానిబాబు ఆధ్వర్యంలో కూడా జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాళ్ల జగదీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా కోలాహాలంగా యాళ్ల జగదీష్ జన్మదిన వేడుకలు జరిగాయి.తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి యాళ్ల జగదీష్ ధన్యవాదాలు తెలియజేశారు

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని వెలిగెత్తి చాటిన మహనీయుడు అన్న ఎన్టీఆర్. మాజీ యార్డ్ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణ





**మాచవరం మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశ నలుమూలల వెలిగేత్తి చాటిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు అని సీనియర్ టిడిపి నాయకులు పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణ అన్నారు. ఎన్టీఆర్ 10 3వ జయంతి వేడుకలు పురస్కరించుకొని మాచవరం బస్టాండ్ సెంటర్లో గురువారం ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పాలాభిషేకం నిర్వహించి అనంతరం పూలమాలతో నివాళులర్పించారు జోహార్ ఎన్టీఆర్ అంటూ బస్టాండ్ సెంటర్ మారుమోగింది. పేదవాడికి కిలో రెండు రూపాయల బియ్యం పథకం పెట్టి ఆకలి తీర్చిన మహనీయుడు అన్న ఎన్టీ రామారావు అని మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు అన్నారు ప్రతి ఒక్కరు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అన్న ఎన్టీఆర్ ఒకరిని టిడిపి నాయకులు అన్నారు అనంతరం బస్టాండ్ సెంటర్లో భారీ కేకును ఏర్పాటు చేసి టిడిపి కార్యకర్తలకు చిన్నారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పుసులూరి రామయ్య సొసైటీ అధ్యక్షులు పసుపులేటి పూర్ణయ్య గ్రామ టిడిపి నాయకులు సయ్యద్ అబ్దుల్లా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా ఏదుల కబ్బయ్య కోటేశ్వరరావు శ్రీనివాసరావు మన్యంపల్లి పిచ్చయ్య ముసునూరి రామయ్య శౌరి బాబు రామయ్య లగవరపు వెంకటేశ్వర్లు కుర్ర కోటయ్య వై ఎన్ ఆర్ వెంకటేశ్వర్లు ఇంకా పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## ప్రజలందరికీ "బక్రీద్"శుభాకాంక్షలు తెలిపిన.పత్తికొండ మాజీ ఎమ్మెల్యే,కంగాటి శ్రీదేవి



**పత్తికొండ మే 28 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ ప్రజలందరికీ బక్రీద్ పం డుగ శు భాకాంక్షలు తెలిపిన పత్తికొండ మాజీ వైసీపీ,ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గు రువారం బక్రీద్ పండుగ సందర్భంగా అ మె మాట్లాడుతూ త్యాగం,సహనం,ఐక మత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోంద ని,దైవ ప్రవక్త ఇబ్రహీం(అ.స)వారి స్ఫూ ర్తితోప్రజలు సత్యం,న్యాయం,ధర్మం, త్యాగం,సహనం,పరోపకారం, బాధ్యతా భావం అలవరచుకోవాలని,అల్లాదయ తో పత్తికొండ నియోజకవర్గ ప్రజలంద రూ ఆరోగ్యాలు,సుఖశాంతులుతో జీ వించాలని ప్రజలందరికీ అల్లా ఆశీస్సు లు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూ ర్తిగా కోరుకుంటూ వైసీపీ మాజీ ఎమ్మె ల్యే కంగాటి శ్రీదేవి కోరారు.

## నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కాకినాడ,జిల్లా ప్రత్తిపాడు మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగువారి ఆరాధ్యదైవం,సినీనటుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన మహానాడులో భాగంగా తెలుగుదేశం పార్టీ పతాకం ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.మహిళలకు చీరలు, పేదలకు బిర్యానీ, బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఫణీంద్ర, తూర్పుగోదావరి జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బూరుగుపల్లి భరత్ వెంకటేష్,కాకినాడ జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ కుమార్,రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు,కాలాడి వెంకటేష్ పెద్దఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈసందర్భంగా సుబ్బు మాట్లాడుతూ తెలుగు సినీ ఇండస్ట్రీలో వెలుగొందిన నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల కాలంలో అధికారం చేపట్టిన ఘనుడు ఎన్టీఆర్ అన్నారు.పేదల పక్షాన నిలిచే తెలుగుదేశం పార్టీని చంద్రబాబు, లోకేష్ టీడీ జనార్ధన్ విజయవంతంగా ముందుకు తీసుకువెడుతున్నారని పేర్కొన్నారు.ప్రతియేటా ఎన్టీఆర్ జయంతి మే28న మహానాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు.కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవనకొండలో పసుపు పండుగ: ఘనంగా నిర్వహించిన మహానాడు వేడుకలు



**దేవనకొండ, మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహానాడు' రెండవ రోజు వేడుకలు దేవనకొండ మండల కేంద్రంలో గురువారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ గారి నేతృత్వంలో క్లస్టర్ 9 పరిధిలోని నాయకులు, కార్యకర్తలు ఏకమై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో భాగంగా తొలుత స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్న నాయకులు, యుగపురుషుడు, పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "జోహార్ ఎన్టీఆర్" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో దేవనకొండ పురవీధులు మారుమోగాయి.ఈ వేడుకలకు ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి గారు, నియోజకవర్గ అబ్జర్వర్ తలారి ఆదినారాయణ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని కొనియాడారు. ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పిఎసిఎస్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పర్చువల్ మహానాడు కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణతో పనిచేస్తున్న పలువురు సీనియర్ నాయకులను, కార్యకర్తలను ఈ వేదికపై శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీనియర్ల అనుభవం, యువత ఉత్సాహం కలగలిసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పుట్టుకతో రాజకీయ, సామాజిక విప్లవానికి బీజం : ప్రత్తిపాటి

ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వ పోరాటపటిమే టీడీపీని ధృడపరిచింది.

యంగ్ లీడర్ లోకేశ్ నిర్ణయం జాతీయ రాజకీయాలకే మార్గదర్శిగా నిలుస్తుంది

పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే రాష్ట్రానికి, ప్రజలకే మేలు

ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు, మహానాడులో పాల్గొన్న ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పుట్టుకతో భారత రాజకీయచరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ప్రారంభమైందని, సామాజిక, రాజకీయ విప్లవానికి బీజం పడిందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగిన వారే నేడు లేకుండా పోయారన్నారు. ఎన్టీఆర్ జయంతి, మహానాడు రెండోరోజు సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం నియోజక వర్గవ్యాప్తంగా జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి, తర్వాత చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాలు, పట్టణ పరిధిలోని టీడీపీ క్లస్టర్లను పరిశీలించి, అటెండెన్స్ ను పరిశీలించారు. సీనియర్ నాయకులతో మాట్లాడి, మహానాడు నిర్వహణ తీరు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మహానాడులో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. నాదెండ్ల లింగారావుపాలెం, సందెపూడి, సాతులూరు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి, పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చివరగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడు లో ముగింపు వేడుకలలో మహిళలు తెలుగుదేశం పార్టీ పాటలకు నృత్యాలు చేసి ఆనంద్ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.

**ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వబలం, పోరాటపటిమే పార్టీని ధృడపరిచింది**

పార్టీని ఎంత అణచివేయాలని ప్రయత్నిస్తే అంతగా పైకి లేచిందని, అందుకు కారణం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతి చలవ, చంద్రబాబు నాయకత్వ, పోరాట పటిమేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆయన పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని, దానివల్లే పార్టీ ఎన్నో ఉత్థానపతనాలు చూసిందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, పార్టీ తట్టుకొని ఒక ధృఢమైన రాజకీయ శిఖరంలా నిలిచిందన్నారు.

**లోకేశ్ నిర్ణయం..జాతీయ రాజకీయాలకే దిక్సూచి**

పార్టీలో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం, ఆ దిశగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని ప్రతి ఒక్కరూ అభినందించి తీరాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. లోకేశ్ నిర్ణయాన్ని భవిష్యత్ లో జాతీయ రాజకీయపార్టీలు అనుసరిస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. మహిళల నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు మంచి ఫలితాలే అందిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. మూడురోజుల మహానాడు పండగను దేశ ఆర్థిక భద్రతా దృష్ట్యా, రెండు రోజులకు కుదించి, అదికూడా హైబ్రిడ్ మోడ్ లో నిర్వహిస్తున్నామని, ప్రత్యక్ష మహానాడు కంటే దీనికే ప్రజల నుంచి ఎక్కువ స్పందన వచ్చిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నేడు (29న) నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ప్రారంభమయ్యే కంటి వైద్య శిబిరం సాయంత్రం వరకు జరుగుతుందన్నారు. శిబిరానికి వచ్చే వారిని పరిశీలించి, అవసరమైనవారికి వెంటనే శస్త్రచికిత్సలు కూడా చేస్తారని ఆయన చెప్పారు. శిబిరానికి వచ్చేవారికి భోజనం కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులకు ప్రత్యేక వైద్యసేవలు ఏర్పాటుచేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆదక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మాజీ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు మద్దిబోయిన శివ, కందుల రమణ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, గంగా శ్రీనివాసరావు, గంజి శ్రీనివాసరావు, కోడె హనుమంతరావు, జయ ప్రసాద్, మద్దినేని శివరామకృష్ణ, మరియు టీడీపీ ముఖ్య నాయకులు, వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ , పట్టణ, మండల నాయకులు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులకు 11 సీట్లు వచ్చిన సిగ్గు రాలేదు

ప్రజలకు అండగా టిడిపి ఎల్లప్పుడూ ఉంటుంది.

ఎమ్మెల్యే యరపతినేని





**మాచవరం మే 28 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ నాయకులకు 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితమైన ఇంకా సిగ్గు రాలేదని రప్ప రప్ప అంటూ రంకెలు వేస్తున్నారని మేము హింస వద్దని ఊరుకున్నాం కాబట్టి సరిపోతుంది కానీ లేకపోతే మరో విధంగా ఉంటుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురజాల మండలం పులిపాడు గ్రామంలో నిర్వహించిన మహానాడు 2026 వచువల్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం జెండా కింద ఎంతో మంది పేద ప్రజలు బతుకుతున్నారని వారందరి కోసం అన్న నందమూరి తారక రామారావు చూపిన బాటలోనే అందరికీ సేవ చేసే మార్గంలో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి తల్లిని చెల్లిని ఇష్టానుసారంగా మాట్లాడి తన వైసీపీ సోషల్ మీడియాలో చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టి కుటుంబ సభ్యుల్ని అగౌరపరిచిన వ్యక్తి నేటి సమాజంలో మహిళలు ఎలా గౌరవిస్తారు అన్నారు. నీచ మాలిన రాజకీయాలు చేస్తూ అభివృద్ధి చూసి ఓర్వలేక మూడు రాజధానులు అని ఈ రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారన్నారు నేడు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరావతి రాజధాని పనులు సెలవేగంగా కొనసాగుతున్నాయి అన్నారు అందుకు ముఖ్య కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు ముందుగా పిడుగురాళ్ల గురజాల మండలాల్లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలు టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు టిటిడి పాలక మండల సభ్యులు జంగా కృష్ణమూర్తి గురజాల నియోజకవర్గం యువ నాయకులు యరపతినేని నిఖిల్ ఎన్టీఆర్ చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పలు సెంటర్లలో ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు అలాగే మహానాడు వచువల్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు భోజన సదుపాయం కల్పించారు ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం పరిశీలకు మరియు టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే

-మండల విద్యాశాఖ అధికారుల హెచ్చరికలి

-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ

**గొలుగొండ మే 28 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా విద్యాశాఖ వారి ఆదేశాల మేరకు గొలుగొండ మండల పరిధిలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు మండల విద్యాశాఖ అధికారులు ముఖ్య సూచనలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ప్రైవేటు పాఠశాలలు ఫీజులు వసూలు చేయవలసి ఉంటుందని స్పష్టం చేశారు. తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం పడే విధంగా అనధికారికంగా లేదా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయరాదని తేల్చి చెప్పారు. అదేవిధంగా, పాఠశాల ప్రాంగణంలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు లేదా ఇతర విద్యా సామగ్రి విక్రయించడం పూర్తిగా నిషేధించబడినదని అధికారులు తెలిపారు. ఏదైనా నిర్దిష్ట దుకాణం లేదా వ్యాపార సంస్థ వద్ద నుంచే పుస్తకాలు, దుస్తులు లేదా ఇతర సామగ్రి కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను బలవంతపెట్టడం, ఒత్తిడి చేయడం లేదా ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలు లేదా ఫీజుల దోపిడీపై తల్లిదండ్రుల నుండి ఏదైనా ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చినట్లయితే, సంబంధిత పాఠశాల యాజమాన్యాలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని మండల విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. అందువల్ల గొలుగొండ మండల పరిధిలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి తల్లిదండ్రులకు సహకరించాలని సూచించారు. ఈ విషయాలను గొలుగొండ మండల విద్యాశాఖ అధికారులు ఓ. సత్యనారాయణ గారు మరియు జి. కృష్ణ ప్రసాద్ సంయుక్తంగా ఒక ప్రకటనలో వెల్లడించారు.

## కొమ్మిక ప్రాంతంలో పెద్ద పులి సంచారం

అప్రమత్తంగా ఉండాలంటూ రెవెన్యూ అధికారులు హెచ్చరిక.



**కొయ్యూరు, అల్లూరు జిల్లా మే 28 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కొమ్మిక పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం ఉన్నట్టుగా ఉన్న సమాచారం మేరకు ఆయా ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రెవెన్యూ అధికారులు ఒక ప్రకటనలో హెచ్చరిక చేస్తున్నారు. ఈ మేరకు మండల తహసీల్దార్ మురళీబాబు కొమ్మిక, కంఠరాం,బాలారం,చింతలపూడి, తదితర పంచాయితీల రెవెన్యూ విలేజీ అసిస్టెంట్స్ కు పులి సంచార సమాచారంపై తగిన ఆదేశాలు జారీ చేసినట్టు రెవెన్యూ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు సోమలింగం తెలియజేశారు. ఫారెస్టు ఉన్నతాధికార్లు రెవెన్యూ శాఖ అధికార్లు కు ముందస్తు సమాచారం, సూచనపై కొయ్యూరు మండలంలోని పలు గ్రామాల సరిహద్దుల్లో పులి సంచారంపై ఈ ప్రాంతంలో తిరుగుతుందని కొమ్మిక గ్రామానికి చెందిన వ్యక్తి కి కనిపించిన సమాచారాన్ని తహసీల్దార్ కు తెలియజేసిన నేపథ్యంలో ఆయా ప్రాంత ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని వి ఆర్ ఓ సోమలింగం ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏ ఒక్కరు సింగల్ గా తిరగ వద్దని, మీ వ్యవసాయ పనుల మీద మీరు వెళ్ళవద్దని తెలియజేస్తున్నారు.ఈ ముందస్తు సమాచారాన్ని గ్రహించి ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎవరూ వెళ్లలేదని వి ఆర్ ఓ సోమలింగం ఈ ప్రకటనలో తెలియజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన : డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!





**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా మే 28 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం, వేములపల్లి మండలం, అమనగల్ గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేశబోయిన రవి తండ్రి, పార్టీ సీనియర్ నాయకులు దేశబోయిన వెంకటరాములు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే..ఈ నేపథ్యంలో గురువారం నాడు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత అమనగల్ గ్రామంలోని వారి నివాసానికి చేరుకున్నారు..అక్కడ ఏర్పాటు చేసిన దేశబోయిన వెంకటరాములు అంతిమ చిత్రపటానికి పున్న కైలాష్ నేత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు వెంకటరాములు చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు..అనంతరం, తీవ్ర శోకసముద్రంలో ఉన్న వెంకటరాములు కుమారుడు దేశబోయిన రవితో పాటు వారి కుటుంబ సభ్యులను డీసీసీ అధ్యక్షులు పరామర్శించారు..వారికి తన సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు..వెంకటరాములు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ పెద్ద విపత్తును తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్, లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ ఎలికంటి భారత్,మండల నాయకులు రవీందర్ రెడ్డి ,ఏళ్ల రెడ్డి,గంజి శ్రీను తదితరులు పాల్గొన్నారు...ద

## చిన్నారులను ఆశీర్వదించిన : డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా మే 28 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం, శాలిగౌరారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజుల శ్రీనివాస్ - కవిత దంపతుల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం గురువారం నల్లగొండ పట్టణంలోని పోలీస్ ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగింది..ఈ శుభకార్యానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..వేడుకకు విచ్చేసిన ఆయనకు రాజుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత నూతన పట్టు వస్త్రాలు ధరించిన చిన్నారులను ప్రత్యేకంగా అభినందించి, వారికి అక్షితలు వేసి ఆశీర్వదించారు..చిన్నారులు ఆయురారోగ్యాలతో, ఉన్నతమైన భవిష్యత్తుతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు..ఈ వేడుకలో డీసీసీ అధ్యక్షుడితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, నియోజకవర్గ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కైలాష్ నేత ముఖ్య అనుచర బృందం, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు...

# ధాన్యం కొనుగోళ్లపై మంత్రుల కీలక సమీక్ష:

# 'చివరి గింజ వరకు మద్దతు ధరకే కొంటాం...!!

ప్రతిపక్షాలవి మొసలి కన్నీరు.. వరి ఉత్పత్తి, కొనుగోళ్లలో దేశంలోనే తెలంగాణ నంబర్ 1: మంత్రులు ఉత్తమ్, పొంగులేటి...!!






**యాదాద్రి భువనగిరి, మే 28, ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ మే 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వేదికగా ధాన్యం కొనుగోళ్లపై గురువారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవిన్యూ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ సమీక్షలో పాల్గొని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, నకిరేకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ వీరేశం తదితరులు పాల్గొన్నారు.

**చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఈ సందర్భంగా సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తమది ముమ్మాటికీ రైతు పక్షపాత ప్రభుత్వమని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో తామంతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పరిశీలిస్తున్నామని, రైతు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురైనా, తడిసిన ధాన్యాన్ని సైతం మద్దతు ధరకే కొంటామని రైతులకు భరోసా ఇచ్చారు.

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటల్లోని ముఖ్యాంశాలు:** రైతులకు రూ. 11 వేల కోట్లు చెల్లింపు:లి యాసంగి పంటకు సంబంధించి ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు రూ. 11 వేల కోట్ల రూపాయలు చెల్లించాం.

**కేంద్రం సహకారం సున్నా:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడానికే పరిమితమైంది తప్ప, రాష్ట్రాలకు ఎలాంటి ఆర్థిక సహకారం అందించడం లేదు. కేంద్రం ఇచ్చిన టార్గెట్ కంటే ఎక్కువ ధాన్యాన్ని సేకరించాం. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 16,470 కోట్ల అదనపు భారాన్ని భరించింది. యంత్రాంగం అలర్ట్‌గా ఉండాలి:లి రుతుపవనాలు ప్రవేశించడానికంటే ముందే ధాన్యాన్ని మిల్లులకు చేర్చాలని కలెక్టర్‌ను ఆదేశించాం. రాబోయే 4-5 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా లారీలను, అవసరమైతే ఇసుక లారీలను సైతం ధాన్యం రవాణాకే పూర్తిస్థాయిలో వినియోగించాలి. హమాలీల కొరత నిజమే:లి బెంగాల్, బిహార్ ఎన్నికల వల్ల అక్కడి నుంచి రావాల్సిన హమాలీల కొరత ఏర్పడిన మాట వాస్తవమే. అయినప్పటికీ ఉన్న వనరులతోనే యంత్రాంగం ప్రొక్యూర్మెంట్‌పైనే పూర్తి ఫోకస్ పెట్టాలి. దేశంలోనే టాప్:లి 29 రాష్ట్రాల్లో అత్యధికంగా వరి పండింది మన దగ్గరే. వరి ఉత్పత్తిలోనే కాకుండా, ధాన్యం కొనుగోలు చేయడంలోనూ తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.



**దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉంది:** మంత్రి పొంగులేటి ఆగ్రహం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రైతుల విషయంలో ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కారుస్తున్నాయని, వారి తీరు చూస్తుంటే 'దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు' ఉందని ఎద్దేవా చేశారు.

మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు: గతంలో రైతులపై సంకెళ్లు:లి గత ప్రభుత్వ హయాంలో రైతులను సంకెళ్లు వేసి జైలుకు పంపిన చరిత్ర వారిది. మా ప్రభుత్వంలో ఈ ఏడాది ఊహించిన దానికంటే అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి అయ్యింది.

**బస్సు యాత్రలపై హితవు:** అస్సలు వడ్లు అంటే ఏంటో.. పంట అంటే ఏంటో తెలియని వారు ఇప్పుడు యాత్రలు చేస్తూ రైతులను రెచ్చగొట్టాలని చూస్తున్నారు. బస్సు యాత్రలు చేసేవారు బాధ్యతాయుతంగా, ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు చేసేలా ప్రవర్తించాలని హితవు పలికారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని జిల్లాలోని కొనుగోలు కేంద్రాల తాజా పరిస్థితిని, ఎదురవుతున్న సవాళ్లను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.

# పత్తికొండలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా బక్రీద్ వేడుకలు

ఈద్గా మసీదులో వేలాది మంది ముస్లిం ల ప్రత్యేక నమాజ్‌లు.

శాంతి,సౌభ్రాతృత్వానికి ప్రతీకగా ఈద్- ఉల్-అధా.





**పత్తికొండ మే 28 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ పట్టణంలో ముస్లింల పవి త్ర పండుగ అయిన బక్రీద్(ఈద్-ఉల్ -అధా)వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వ హించారు గురువారం పట్టణంలోని ఈ ద్గా మసీదులో తెల్లవారుజాము నుంచే ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో తర లివచ్చి ప్రత్యేక నమాజ్‌లలో పాల్గొన్నా రు.వేలాది మంది ప్రజలు ప్రార్థనలకు హాజరై దేశంలో శాంతి,సౌభద్రతలు నెల కొనాలని అల్లాహ్‌ను ప్రార్థించారు.ఈ సందర్భంగా హాఫిజ్ వఖారీ ముహమ్మ ద్ ఫరూక్ నిజామి బక్రీద్ పండుగ యొ క్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరి స్తూ మత బోధనలు చేశారు.ప్రవక్త ఇబ్ర హీం అలైహిస్సలాం ఇస్మాయిల్ అలైహి స్సలాం,హజీరా అలైహిస్సలాం త్యాగ నిరతిని స్మరించుకుంటూ ముస్లింలు జంతు బలి ఆచారాలను నిర్వహించా రు.అనంతరం బలి మాంసాన్ని పేదలు, బంధువులు,మిత్రులకు పంచిపెట్టుతూ దాతృత్వాన్ని చాటుకున్నారు.ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చే సుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు.ఇళ్లల్లో షీర్ కుర్మా,పాయసం వంటి ప్రత్యేక తీపి వంటకాలను తయారుచేసుకొని కుటుం బ సభ్యులు,బంధుమిత్రులతో ఆనం దంగా గడిపారు.పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పట్టణం లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చే శారు.ఈద్గా మసీదు పరిసర ప్రాంతాలు ముఖ్య కూడళ్ల వద్ద ప్రత్యేక భద్రతా చ ర్యలు చేపట్టి శాంతిభద్రతలను కట్టుది ట్టంగా పర్యవేక్షించారు.ప్రశాంత వాతా వరణంలో బక్రీద్ వేడుకలు విజయవం తంగా నిర్వహించేందుకు సహకరించిన పోలీసు అధికారులకు ముస్లిం పెద్దలు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పత్తికొండలో బక్రీద్ వేడుకలు సౌ హార్ద వాతావరణంలో ఘనంగా ముగిశా యి.

# తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్





**క్రిష్ణగిరి మే 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో మండల టిడిపి అధ్యక్షులు దామోదర్ నాయుడు, సగర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఎల్వి ప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ చలనచిత్ర రంగంలో ఎదురులేని మనిషిగా కొనసాగుతూ రాష్ట్ర ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించి ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారం చేపట్టి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కె దక్కిందన్నారు. నాడు ముఖ్యమంత్రి హోదాలో ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలు నేటికీ రాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సోమలింగన్నగౌడ్, నరసింహులు, రామాంజనేయులు, కాంతన్న, బ్రహ్మయ్య నాయుడు, లక్ష్మీనారాయణ,చక్రపాణి, సజ్జాద్ భాష, నాగార్జున, మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లోను సత్తా చాటాలి




**క్రిష్ణగిరి మే 28 (అఖండ భూమి న్యూస్):** మండలంలో నిర్వహించిన మహానాడు స్ఫూర్తితో రాబోయే స్థానిక ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీ సత్తాను చాటాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని కంబాలపాడు గ్రామంలో పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్, టిడిపి సీనియర్ నాయకులు మద్రి శ్రీరాములు,ఎస్ ఎం డి రఫీ, గురుస్వామి ల ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రథమంగా ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్ స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ప్రతి ఎన్నికల్లోను అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.గత వైసిపి పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో ప్రజా వేదికను కూల్చడంతో ప్రారంభించిన వైయస్ జగన్ పాలన పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీలను అడ్డుకోవడం ప్రశ్నించిన వారిని పలు విధాలుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తదితర విధ్వంసక పాలన కొనసాగిందన్నారు. తాత ఎన్టీఆర్ స్ఫూర్తితో తండ్రి చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ యువ కెరటం నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి సొసైటీ అధ్యక్షులు కే ఈ శేషాద్రి, ప్రకాష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శేఖర్ గౌడ్, మోహన్, లక్ష్మీనారాయణ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగిలి ఒంటరి వృద్ధుడు మృతి





**బెల్లంపల్లి మే 28 (అఖండ భూమి న్యూస్):** భానుడు భగభగ మండుతు తన అగ్రహానికి బెల్లంపల్లి పట్టణంలో వృద్ధుడి ప్రాణం గాల్లో కలిసింది. రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రతకు తాళలేక వడదెబ్బతో ఓ వృద్ధుడు మృతి చెందాడు.వివరాల్లోకి వెలితే బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఒంటరి వృద్ధుడు పూసల మొగిలి(70)గత 3 రోజులుగా తీవ్రమైన వడదెబ్బకు గురయ్యాడు.ఎండల ప్రభావంతో ఆయన శరీరం అనారోగ్యంతో పూర్తిగా క్షీణించింపోయింది.పరిస్థితి విషమించడంతో స్థానిక ప్రజలు వార్డ్ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్ కి తెలియజేయడంతో వారు 108కు కాల్ చేసి సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది వచ్చి పరిశీలించి ఎండ దెబ్బతో చనిపోయాడని నిర్ధారించారు.మృతుడి భార్య ఇప్పటికే చనిపోగా,కూతురు గోదావరిఖనిలో నివాసం ఉంటుంది. మొగిలి మృతితో 33వ వార్డ్లో విషాదం నెలకొంది.

## మాచవరంలో మహానాడు 2026 వచువల్ కార్యక్రమాల్లో పాల్గొన్న యువ నాయకులు నిఖిల్





**మాచవరం మే 28 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మునుసూబు కళ్యాణ మండపంలో నిర్వహించిన మహానాడు 2026 వచవల్ కార్యక్రమానికి గురజాల నియోజకవర్గ యువ నాయకులు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కుమారుడు యరపతినేని నిఖిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంగళగిరి టిడిపి కార్యాలయంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని శ్రీవస స్క్రీన్ ల ద్వారా లైవ్ లో చూశారు. తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ జెండా నీడలో ఎన్నో లక్షల కుటుంబాలు బతుకుతున్నాయని యరపతినేని నిఖిల్ అన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి నిఖిల్ పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగువారి గౌరవాన్ని నలు దిశల చాటిచెప్పిన మహనీయుడు అన్న ఎన్టీ రామారావు అని నిఖిల్ అన్నారు ఈ కార్యక్రమంలో మాచవరం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అనంతరం భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు

## అధికారులు నిర్లక్ష్యంతో గ్యాస్ వినియోగదారులు కష్టాలు

మండలంలో ఖాళీగా ఉన్న గోడౌన్ ను వినియోగించిన అధికారులు

మంప మాజీ ఎంపీటీసీ "బుద్ధరాజు శివరామరాజు "



**కొయ్యూరు అల్లూరు జిల్లా మే 28 (అఖండ భూమి న్యూస్):** అధికారులు నిర్లక్ష్యంతో మండల వాసులు గ్యాస్ కోసం అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ ఎంపీటీసీ బుద్ధరాజు శివరామరాజు ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులతో శివరామరాజు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యంతో మండల ప్రజలు గ్యాస్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో వృధాగా ఉన్న గోడౌన్ ను గ్యాస్ గోడౌన్ గా వినియోగం తీసుకురావాలని ఆయన అన్నారు. మండల కేంద్రానికి 10, 15 రోజులకొకసారి మాత్రమే గ్యాస్ వాహనం వస్తుందని దీంతో గ్యాస్ వినియోగ దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దీంతో అనేకమంది కర్రల రొయ్యలను ఆశ్రయించవలసిన దుస్థితి మండల ప్రజానీకానికి ఎదురవుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా మండల కేంద్రానికి నాతవరం నుండి ఇండియన్ గ్యాస్ వచ్చేదని కానీ గత రెండు నెలల నుండి గ్యాస్ వాహనం రాలేదన్నారు. గ్యాస్ పై ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకం సమస్యలను గుర్తించి సమస్యలను పరిశీలించకపోతే గ్యాస్ వినియోగదారులతో ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా శివరామరాజు హెచ్చరించారు

## చెరుకుపల్లిలో మహానాడుకు తరలివచ్చిన మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు






**చెరుకుపల్లి, సిహెచ్ రాంబాబు రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి మే 28 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సంక్షేమం కోసం ఏ రాజకీయ పార్టీ చేయలేని సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకి సాధ్యమైందని టిడిపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి క్లస్టర్ ఇంచార్జ్ మొఖమాటం రాధాకృష్ణమూర్తి అన్నారు. చెరుకుపల్లి ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో గురువారం రెండో రోజు మహానాడు కార్యక్రమాన్ని ఎం ఆర్ కె ఘనంగా నిర్వహించారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలను ప్రతి కార్యకర్త తూచా తప్పక పాటించగలిగినప్పుడే పార్టీ విజయ పరంపరలో కొనసాగుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో విధ్వంసక పాలన చూసామని తద్వారా ప్రజా సంక్షేమం కొంటుపడిందని మరోసారి ఎటువంటి అవకాశం ప్రతిపక్షాలకు ఇవ్వకూడదని ఆయన పిలుపునిచ్చారు. సందర్భంగా పార్టీ నాయకులు అందరితో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు ,పట్టణ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య, మండల నాయకులు పిట్టు శ్రీనివాస్ రెడ్డి, పూషడుపు కుమారస్వామి, కావూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసరావు.మాజీ సర్పంచ్ చెల్లిబోయిన జ్యోతి రవికుమార్.కొడాలి రామకృష్ణ ,పీటా వెంకటేశ్వర్లు, కందుల వెంకటేశ్వరరావు, గోగినేని రామాంజనేయులు, దివి శ్రీనివాసరావు, మండవ తాతాజీ.గాదె సాంబశివరావు ,ఈవూరి దుర్గాప్రసాద్, వేము మోహన్, చుక్క కోటయ్య, విశ్వంశెట్టి శ్రీను ,నాగుల పున్నారావు, సనక శ్రీనివాసరావు, మండలంలోని పలు గ్రామాలపార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి
శుక్రవారం 29-05-2026

## పొట్లపల్లి కమల మనోహర్‌రావుపై డాక్యుమెంటరీ



పొట్లపల్లి కమల మనోహర్‌రావు డిసెంబర్ 20, 1919న జన్మించారు. స్వగ్రామం అశ్వరావుపల్లి (రఘునాథపల్లి మండలం, జనగాం జిల్లా). ఆయన నిజాం ప్రభుత్వంలోని సామాజిక సంక్షేమశాఖలో పనిచేశారు. ఆదివాసీ సమూహాల అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటుకు కృషిచేసి సాధించారు. 1966లో గిరిజన సంక్షేమశాఖ స్థాపించినపుడు ఆయన దాని మొదటి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి 1975లో పదవీ విరమణ వరకు ఆదివాసీల జీవన విధానం మెరుగుపరచడం కోసం ఎంతో కృషి చేశారు. 'సింగిల్ విండో' పరిపాలనా సూత్రాన్ని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. ఆదిలాబాద్ గోండు ఆదివాసీలపై అధ్యయనం చేసిన ప్రొఫెసర్ హైమండార్ఫ్ కమల మనోహర్‌రావు సేవలను గుర్తించి, అభినందిస్తూ కొన్ని లేఖలు కూడా రాశారు. గోండులకు భూమి హక్కు, పట్టాలూ లభించడంలో కమల మనోహర్ రావు కృషి కూడా ఉంది. ఆయనపై ఒక డాక్యుమెంటరీ అధ్యయనం చేస్తున్నాం. ప్రభుత్వ అధికారిగా గిరిజన సంక్షేమానికి ఆయన చేసిన కృషికి సంబంధించిన వివరాలన్నీ సేకరించదలచుకున్నాము. ఆయనకు సంబంధించిన సమాచారం, ఆర్టికల్స్, పుస్తకాలు ఉంటే మాకు తెలియచేయాలని కోరుతున్నాం. ఆయనతో పరిచయం ఉన్నవారు ఆ జ్ఞాపకాలను పంచుకోదలిస్తే, మేమే వచ్చి ఆ వివరాలు రికార్డు చేసుకుంటాము.

## ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..



ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పాలతో తృణధాన్యాలు**

చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

**బ్రెడ్‌జి**

చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.

**బాగెల్స్‌జి**

బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.

**ఫ్రూట్ జ్యూస్**

చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది. ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.

## వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**పోషకాల ఆహారం**

విటమిన్ , ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.

**నీరుజి**

తగినంత నీరు తాగితే కళ్ళు తేమగా ఉంటాయి. ఇది డ్రై ఐ సిండ్రోమ్ (కళ్ళు ఎండిపోయి అసౌకర్యం కలిగించటం)ను తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్యంలో చాలా సాధారణం. కాబట్టి, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండండి.

**స్క్రీన్ ఎక్కువగా చూడకండి**

కంప్యూటర్, ఫోన్ స్క్రీన్ ఎక్కువగా చూస్తే కళ్ళు అలసిపోతాయి. అందుకే 20-20-20 నియమం పాటించండి. అంటే ప్రతి 20 నిమిషాలకి 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.

**వ్యాధులను నియంత్రించండి**

మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించండి. ఈ వ్యాధులు కంటి రక్తనాళాలకు హాని కలిగించి చూపు కోల్పోవడానికి కారణం అవుతాయి. కాబట్టి మీ చక్కెర, రక్తపోటును తరచూ తనిఖీ చేయించుకుని డాక్టర్ చెప్పిన మందులు సరిగా తీసుకోండి.

**సరైన వెలుతురు**

పుస్తకం చదవడం, పని చేయడం వంటి వాటికి తగినంత వెలుతురు ఉండాలి. తక్కువ వెలుతురులో పని చేస్తే కళ్ళ మీద ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, వెలుతురు ఉన్న ప్లేస్‌లో పని చేయండి.

**వ్యాయామం చేయండి**

శరీరం ఆరోగ్యంగా ఉండటం కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే కంటికి సంబంధించిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలు కూడా చేయడం వల్ల కంటి శక్తి మెరుగుపడుతుంది. మొత్తానికి, ఈ అలవాట్లు పాటిస్తే వయసు పెరిగినా మీ కంటి చూపును దెబ్బతీయకుండా రక్షించుకోవచ్చు.

# హర్యానా నుంచి తమిళనాడు వరకు పాదయాత్ర

### సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలని అడ్వకేట్ సునీల్ రాజ్ పాదయాత్ర...

### కర్నూలు జిల్లా వెల్దుర్తి మీదుగా బెంగళూరు వైపు..





**కర్నూలు ప్రతినిధి (వెల్దుర్తి) (అఖండ భూమి) :** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రవేశపెట్టి న ప్రజారంజక పథకాలు, విప్ల వాత్మక నిర్ణయాలు దేశ వ్యాప్తంగా అమలు కావాలని కోరుతూ హర్యానాకు చెందిన ప్రముఖ అడ్వకేట్ సునీల్ రాజ్ బామ్నియా చేపట్టిన పాదయాత్ర గురువారం కర్నూలు జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా అడ్వకేట్ సునీల్ రాజ్ కలిసి పాత్రికేయులు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బామ్నియా పాత్రికేయులతో మాట్లాడుతూ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీసుకుంటున్న ప్రజా సంక్షేమ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అలాంటి మంచి పథకాలు దేశ వ్యాప్తంగా అమలు కావాలనే ఉద్దేశంతోనే హర్యానా నుంచి తమిళనాడు వరకు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ యాత్ర ద్వారా దేశంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని తమిళనాడు సీఎం విజయ్ దృష్టికి తీసుకెళ్ల నున్నట్లు తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్ మాట్లా డుతూ సామాజిక స్పృహతో ప్రజల సమస్యలపై అవగాహన కల్పించేందుకు సునీల్ రాజ్ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ఆలోచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకో వాలని సూచించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న ఈ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రజలు ఆకాంక్షించారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో టిడిపి జయభేరి మోగాలి

### ఇంటింటికి టిడిపి జెండా ఎగరవేయాలి : ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

### టిడిపికి భారీ మెజారిటీ ఇచ్చిన వెల్దుర్తి ప్రజలకు కృతజ్ఞతలు













**వెల్దుర్తి, మే 28 (అఖండ భూమి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి 10వ క్లస్టర్‌లో గురువారం రెండో రోజు మహానాడు కార్యక్రమం క్లస్టర్ కన్వీనర్ చర్ల కొత్తూరు పుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు టిడిపి నాయకులు, కార్యకర్తలను కలుసుకొని వారి ఉత్సాహాన్ని అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మహానాడు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహానాడుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. గతంలో మహానాడుకు వేలాదిగా బస్సులు, లారీలు ఏర్పాటు చేసి ప్రజలను తరలించే పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం దేశ పరిస్థితులు, ఇంధన వినియోగ నియంత్రణ దృష్ట్యా హైబ్రిడ్ విధానంలో కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించిన నేపథ్యంలో పార్టీ కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వెల్దుర్తి సెక్టార్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలపై నాయకులతో ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేసి ఇంటింటికి టిడిపి జెండా ఎగరవేయాలని, స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, టిడిపి మండల అధ్యక్షుడు టీ బలరాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంతరెడ్డి పాల్గొన్నారు. అలాగే టిడిపి యువ నాయకులు గుండ్రాతి సుధాకర్, రామల్లకోట రామకృష్ణ ఆచారి, పుల్లగుమ్మి వెంకటేశ్వర్ రెడ్డి, బొమ్మిరెడ్డి పల్లె లక్ష్మిరెడ్డి, అల్లు గుండు బాలమది, రాంబాబు, గోవర్ధనగిరి రామచంద్రుడు, తెలుగు శీను, బాలాపురం లక్ష్మిరెడ్డి, సర్పరాజపురం కృష్ణ, శ్రీరంగాపురం రవి, రాజు, ఎర్రబజారు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మికతకు అంతమెప్పుడు



ఈ రోజు అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం. అంటే బానిస సంకెళ్ళను తెంచుకొని, మూసిన కనురెప్పలు విప్పుకొని, రెక్కలు కట్టుకొని స్వేచ్ఛా విహంగాలై చిన్నారులు ఎగిరిపోవాల్సిన రోజు ఇది. ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన విషయం ఏదైనా ఉందీ అంటే అది బాలకార్మిక వ్యవస్థ. రేపటి తరం అని మురుస్తున్న ఆ భవిష్యత్ తరం వేరే దిక్కులేక అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడడం ప్రపంచంలో అన్నింటినీ మించిన విషాదం. పాపం, పుణ్యం, ప్రపంచ మార్గం ఏదీ తెలియని బాలలు మోయలేని భారాన్ని మోస్తున్నారు. పలకా బలపం పట్టాల్సిన చేతులు పత్తి చేలల్లో మగ్గిపోతున్నాయి. చెంగు చెంగున గంతులు వేయాల్సిన బాల్యం ఇటుక బట్టీల్లో మసిబారిపోతోంది. కాఫీ హోటళ్లలో, కారా?నాల్లో, ఇంకా కాదంటే ఖరీదైన ఇళ్ళల్లో పసిబతుకులు వసివాడి పోతున్నాయి. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 160 మిలియన్ల మంది బాలలు బాలకార్మిక వ్యవస్థ విషవలయంలో చిక్కుకున్నారని యూనిసెఫ్ లెక్కలు తెలియజేస్తున్నాయి. దీనర్థం ప్రపంచంలోని ప్రతి పదిమందిలో ఒక పసిప్రాణం బాలకార్మిక వ్యవస్థకు బలైపోతోంది. ఇది స్వయంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన గణాంకాలు. బాలలను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అణచివేసి, శ్రమదోపిడీకి పాల్పడుతున్న ధనిక, పెట్టుబడీదారీ వర్గం బాలకార్మిక వ్యవస్థను పెంచి పోషిస్తోంది. బట్టీల్లోనూ, గనుల్లోనూ, కారా?నాల్లోనూ, కార్యాలయాల్లోనే కాదు... చివరకు అక్రమ రవాణా ద్వారా చిన్నారులపై లైంగిక దోపిడీ కూడా సర్వసాధారణంగా మారిపోయింది. దీన్ని అడ్డుకునేందుకు అరాకొరా చర్యలే తప్ప, పూర్తిస్థాయిలో, చిత్తశుద్ధితో జరుగుతున్న పనులు చాలా తక్కువ. బాలకార్మిక వ్యవస్థకు ప్రధానమైన కారణం పేదరికం. రెక్కలు ముక్కలు చేసుకున్నా కడుపు నిండని జీవితాలు చిట్టి చేతుల చిన్నారులను పనుల్లోకి దింపుతున్నాయి. దీనికి తోడు నిరక్షరాస్యత చిన్నారులను బడులవైపు కాకుండా పనుల వైపు మళ్ళిస్తోంది. యావత్ ప్రపంచాన్ని కుదిపేస్తోన్న చైల్డ్ లేబర్ సమస్యని ప్రపంచ దేశాలు దశాబ్దాల క్రితమే గుర్తించినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గణాంకాలకే పరిమితమైంది. ఈ నేలపైన పుట్టిన ప్రతి బిడ్డకీ జీవించే హక్కు ఉంటుంది. బాలలకు విద్య, ఆరోగ్యం... రాజ్యాంగం కల్పించిన హక్కులు. బాలకార్మిక వ్యవస్థ చిన్నారుల ప్రతి హక్కునీ హరించివేస్తోంది. కానీ పేదరికంలో జన్మించిన ప్రతి చిన్నారికీ ఇవేవీ వర్తించడం లేదు. బాలకార్మిక నిషేధ చట్టం పనితీరు, చట్టానికి వ్యతిరేకంగా పనిచేయించుకుంటున్న వారికి వేస్తున్న శిక్షలను బట్టి అంచనా వేయవచ్చు. ఇక స్వంత కుటుంబాల్లోనే బాలకార్మికులుగా మిగిలిపోతున్నవారు మన దేశంలో కోకొల్లలు. తల్లిదండ్రులు కూలికిపోతే, బడిమానేసి, బిడ్డల సంరక్షణ చేస్తున్న చిన్నారుల సంఖ్య మనదేశ పాలకుల లెక్కలకు అందనిది. బడ్జెట్ కేటాయింపుల్లో దేశంలో సంగతి సరే, ప్రపంచవ్యాప్తంగా చూసినా సామాజిక రక్షణ నగదు ప్రయోజనాలు (సోషల్ ప్రొటెక్షన్ క్యాష్ బెనిఫిట్స్) పొందుతున్న బాలలు 26.4 శాతం మాత్రమే. ఇక పేదల ఇళ్ళు గడవని స్థితిలో ప్రభుత్వ పథకాల కోసం ఎదురుచూస్తున్న స్థితి. పేదలు బతుకు గడవని స్థితిలో తమ బిడ్డలనే బానిసలుగా మారుస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం తప్ప మరో మార్గమే లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టం చేసి చేతులు దులుపుకునే పరిస్థితి నుంచి దేశం బయటపడాలంటే బడ్జెట్ కేటాయింపులపై దృష్టి సారించాలి. అలాగే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, నైపుణ్యం లేమితో బాధపడుతున్న మన దేశంలో భవిష్యత్ తరాల చదువుకి ప్రాధాన్యత అత్యంత ఆవశ్యకం. చిన్నారులను విజ్ఞానవంతులుగా తయారుచేయడంలో తొలి అడుగు అక్షరాస్యతను పెంపొందించడం. బడుల నుంచి దూరమవుతోన్న బాలలను గుర్తించి పాఠశాలల్లోకి వారు అడుగిడే ప్రయత్నం చేయడం. నాణ్యమైన చదువుని పిల్లలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయం గుర్తించే వరకూ సమైక్యంగా పోరాడటం. ఇందుకు సుదీర్ఘ కార్యాచరణని రూపొందించుకొని ముందుకు సాగాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.